

16వ పేజీలో...

## ఖమ్మంలో నేడు డిప్యూటీ సీఎం పర్యటన

సోషల్ వెల్ఫేర్ ఎన్‌పిడిసిఎల్ వరదల నష్టంపై సమీక్ష

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 08, అక్టోబర్ 2024
16 పేజీలు

# మావోయిజం వైపు వెళ్ళకండి



పిల్లల్ని బాగా చదివించి వృద్ధిలోకి తీసుకుని రండి

ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు సహాయం అందిస్తాం

వృత్తిలో కఠినంగా కనిపిస్తున్న... సమాజ సేవలో ముందు వరుసలోనే

శభాష్ చర్ల పోలీసు

సీఐ రాజువర్మ, ఎస్సై నర్సిరెడ్డి కృషి మరువలేనిది


ఎస్పీ రోహిత్‌రాజ్

చర్ల, ప్రభాతవార్త : మావోయిస్టులు వాళ్ల అవసరాల కోసం మిమ్మల్ని ఉపయోగించుకుంటారే తప్ప ఏనాడు మీకు సహాయం అందించరని, వాళ్ళు మీకు ఎప్పుడైనా చేశారా ..? లేదా సహాయం అందించారా ..? అని బూరుగుపాడు ఆదివాసీలను ఎస్పీ రోహిత్‌రాజ్ ప్రశ్నించారు. మండలంలోని బోధనెల్లి పంచాయతీ పరిధిలోని బూరుగుపాడు ఆదివాసీ పిల్లలు చదువుకునేందుకు సరైన సదుపాయాలు లేక అవస్థలు పడుతున్నారు. చాలిచాలని వ్రారిపాకలో విద్యను

2 లో..

## మైనింగ్ మాఫియాకు...

# అంతం లేదా!



### కేజీఎఫ్ సినిమాను తలపిస్తున్న తోగ్గూడెం మైనింగ్ మాఫియా

- అనేక సంవత్సరాలుగా వందల కోట్ల దోపిడీ
- పరిధికి మించి తవ్వకాలు...
- గతంలో రూ.74 కోట్ల జరిమానా విధించిన మైనింగ్ శాఖ..?
- అటవీ భూముల్లో యధేచ్ఛగా తవ్వకాలు... పట్టించుకోని అధికారులు
- ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్న మాఫియా
- తోగ్గూడెం క్వారీ, కంకర మిల్లుల్లో బినామీలదే హవా...
- భారీగా ముడుపులు తీసుకున్న అధికారులు, బడా నేతలు..

2వ పేజీలో...

పాల్వంచ, ప్రభాతవార్త: "అసలు పెట్టుబడి లేకపోయినా లాభాలు తెచ్చిపెట్టే వ్యాపారం ఏదైనా ఉందా అది మైనింగ్ మాఫియా అనే చెప్పక తప్పదు.. ఎందుకంటే అనుమతులు తీసుకుంది కొంచెం అయితే తవ్వకునేది మాత్రం చాలా ఎక్కువే... అధికారులు సైతం అడ్డు చెప్పని బడా దందా ఈ మైనింగ్ మాఫియా.. ఇప్పుడు

2వ పేజీలో...



## పర్ణశాలలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

-ప్రసాద్ పథకం ద్వారా చేపట్టిన పనులు పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలి

-పర్ణశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : పర్ణశాలలో ప్రసాద్ పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి త్వరిత గతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. పర్ణశాలలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం వద్దకు వచ్చిన కలెక్టర్‌ను ఆలయ అధికారులు, వేదపండితులు, ఆలయ మర్యాదలతో దేవాలయంలోనికి కలెక్టర్‌ను తోడ్కొని వెళ్ళారు. అనంతరం శ్రీసీతారామచంద్రస్వామి వారిని కలెక్టర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం పక్కనే ఉన్న పంచవటి కుటీరాన్ని ఆయన సందర్శించి కుటీరం వద్ద ఉన్న విగ్రహాలను 2లో...

## గిరిజనులకు వైద్య సేవలందించడానికి ప్రభుత్వం దృఢసంకల్పంతో ఉంది

-ఐటిడిఏ పీవో బీ.రాహుల్

2వ పేజీలో...

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



16వ పేజీలో...

# మైనింగ్ మాఫియాకు అంతం లేదా..!!

(మొదటి పేజీ తరువాయి..)

కోట్ల వర్షం కురిపిస్తోంది. మైనింగ్ మాఫియాకు పాల్పడుతున్న వారికి కాసుల వర్షం కురిపిస్తూ వారి ఖజానాను నింపుతోంది.. ఎన్నో ఏళ్లుగా ఈ మాఫియా సాగుతున్నా కానీ ఎవరూ అడ్డు అదుపు చెప్పేవారు లేకుండా పోయారు... ఏదైనా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉంటే ఎవరూ దాన్ని వదులుకోరు... కానీ ఇక్కడ మాత్రం మూడు పువ్వులు... 36 కాయలు అన్న చందంగా పట్టిందల్లా బంగారమే అన్నట్లు మైనింగ్ మాఫియా కుబేరులను చేస్తోంది. ఇక ఈ దందాను విడిచిపెట్టలేక ఏళ్లనుంచి అక్రమ దందాను కొనసాగిస్తూనే ఉన్నారు. గతంలో అంటే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉంది.. మారుమూల గిరిజన ప్రాంతంలో ఉండటం వల్ల అధికారులు పట్టించుకోలేదని అనుకోవచ్చు... కానీ ఇప్పుడు జిల్లా కేంద్రంగా కొత్తగూడెం ఏర్పడింది... కలెక్టరేట్‌కు అతి చేరువలోనే ఈ క్వారీలు నడుస్తున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు."

**– కేజీఎఫ్ సినిమాను తలపిస్తున్న తోగ్గూడెం మైనింగ్ మాఫియా**

బంగారు గనుల విషయంలో జరిగిన అన్యాయాలు, అక్రమాలను అడ్డుకట్ట వేయడం, అక్కడి బానిసలుగా మారిన ప్రజలను కాపాడేందుకు చిత్రీకరించిన సినిమా కేజీఎఫ్.. ఆ కేజీఎఫ్ సినిమాను తోగ్గూడెం మైనింగ్ మాఫియా తలపించేలా అనిపిస్తోంది. ఎందుకంటే అక్కడ నిజంగా జరిగిందో లేదో తెలియదు, అంతా కల్పితాలు అనుకోవచ్చు కానీ... ఇక్కడ మాత్రం ఖచ్చితంగా అలానే జరుగుతోంది. అధికారుల అండదండలతోనే పుష్కలంగా అక్రమార్కులు ఈ క్వారీలను నిర్వహిస్తున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఎన్నో ఏళ్లుగా ఇక్కడ క్వారీలు నిర్వహిస్తూ నిబంధనలను తుంగలో తొక్కుతో యధేచ్చగా తవ్వకాలు చేస్తున్నారు. అదికారులు వచ్చినప్పుడు మాత్రం వారు సూచించిన హద్దుల్లోనే ఇక్కడ మైనింగ్ జరుగుతున్నట్లు చూపిస్తున్నారు. ఆ తర్వాత మాత్రం షరా మామూలే అవుతోంది. రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా యధేచ్చగా తవ్వకాలు చేస్తున్నారు. అక్రమంగా అటవీ భూముల్లో తవ్వకాలు చేస్తున్నా కానీ అదికారులు మాత్రం నోరు మెదపడం లేదు. ఈ క్వారీల నుంచి అధికారులకు, బడా నాయకులకు అదే స్థాయిలో ముడుపులు అందడంతో వారు కూడా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**– అనేక సంవత్సరాలుగా వందల కోట్ల దోపిడీ**

పాల్వంచలోని తోగ్గూడెం మైనింగ్ మాఫియాకు అంతం లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. అనేక సంవత్సరాలుగా వందల కోట్ల దోపిడీ జరుగుతోంది. ఇదంతా ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన ధనం. కానీ అక్రమార్కుల జేబుల్లోకి వెళ్తుంది. దీని గురించి అన్ని శాఖల అధికారులకు తెలిసినా కానీ ఎవరు పట్టించుకోవడం లేదు. మైనింగ్ అధికారులు కూడా తూతూ మంత్రంగా దాడులు నిర్వహించి తమ లెక్కల ప్రకారం తవ్వకాలు లేవని, పరిధికి మించి తవ్వకాలు చేస్తున్నారరని ఏవో లెక్కలు చూపించి ఎంతోకొంత జరిమానా విధిస్తూ చేతులు దులుపుకుంటున్నారు. అయినా అందరూ బినామీల పేర్లతోనే బడా బాబులు ఈ క్వారీలను నడుపుతున్నారు. ఎవరైనా పరిశీలనకు వచ్చిన సమయంలో అసలు లైసెన్సు కలిగిన వారిని ఎంతోకొంత కూలీ డబ్బులు ఇచ్చి ఆ క్వారీల వద్ద నిలబెడుతున్నారు. కేవలం ఒక్క క్వారీకే అనుమతి ఉన్నా కానీ అన్ని క్వారీలు నడుస్తూనే ఉన్నాయి. తమ ఆధ్వర్యంలోనే క్వారీలు నడుస్తున్నాయని, తామే దగ్గరుండి క్వారీల తవ్వకాలు జరిపిస్తున్నట్లు బినామీలు చెప్పేస్తున్నారు. దీంతో అధికారులు కూడా చేసేదేమీ లేక నోరు మూసుకొని వెళ్లిపోతున్నారు. అయితే బినామీలే ఇక్కడ క్వారీలు నిర్వహిస్తున్నారా తెలిసినా కానీ ఎవరూ ఏం చేయలేకపోతున్నారు.

**– గతంలో రూ.74 కోట్ల జరిమానా విధించిన మైనింగ్ శాఖ**

పాల్వంచ తోగ్గూడెం క్వారీలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయి, నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు చేస్తున్నారు అనడానికి నిలువెత్తు నిదర్శనం గతంలో మైనింగ్ శాఖ అధికారులు రూ.74 కోట్ల జరిమానా విధించారు. అయినా కానీ క్వారీల నిర్వాహకుల్లో మార్పు రావడం లేదు. తోగ్గూడెంలో పరిధికి మించి తవ్వకాలు చేస్తున్నారని గుర్తించిన అధికారులు ఇంత పెద్ద మొత్తంలో జరిమానా విధించినా కానీ అక్రమార్కులు మాత్రం షరా మామూలే అన్నట్లు మరలా తమకు నచ్చిన దిక్కు తవ్వుకుంటున్నారు. తమకు మంచి లాభాలు తెచ్చేరాయి ఎటువైపు ఉందో ఆ దిశగా తవ్వుకుంటూ వెళ్తున్నారు. అసలు అది ప్రభుత్వ భూమా, లేదా అటవీ భూమా అనేది వారికి అవసరం లేదు. తవ్వుకున్న వారికి తవ్వుకున్నంతగా అన్నట్లు పోటాపోటీగా తవ్వుకుంటున్నారు. ఫారెస్టు భూముల్లో యధేచ్చగా తవ్వుకుంటున్నా కానీ ఫారెస్టు, మైనింగ్ అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్న తీరు ప్రజలను పలు అనుమానాలను కలిగిస్తోంది.

**– భారీగా ముడపులు తీసుకున్న అధికారులు, బడా నేతలు..**

తోగ్గూడెం క్వారీల గురించి తెలియని నాయకుడు, అధికారులు ఉండరు. ఎందుకంటే ఇక్కడ ఏ మేరకు అవినీతి అక్రమాలు జరుగుతాయో అందరికీ తెలిసిందే. అధికారి ఎవరైనా, ప్రజాప్రతినిధి ఎవరు గెలిచినా కానీ వీరితో రాజీ పడాల్సిందే అంటున్నారు స్థానికులు. తోగ్గూడెం క్వారీ కంకర మిల్లులో బినామీలదే హవా నడుస్తోంది. తోగ్గూడెం క్వారీల్లో ఇప్పటికీ పది మంది కూలీలు చనిపోయినా నామమాత్రపు కేసులు మాత్రమే విధిఇంచారు. క్వారీలో పనిచేసే కూలీలకు సేఫ్టీ అసలు ఉండదు. మూడు రాష్ట్రాల బ్వార్డర్లలో ఉండటంతో భారీగానే సంపాదన వస్తోంది. తోగ్గూడెం క్వారీల బినీమాలు వద్ద అదికారులు, బడా నేతలు భారీగానే ముడుపులు తీసుకొని ఈ దందాను యధేచ్ఛగా కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో తోగ్గూడెం అక్రమాలపై వీడియోలు తీస్తానని పోయిన కొందరు విలేఖరులపై దాడులు చేసిన సంఘటనలు కూడా లేకపోలేదు. ఎవరైనా వీరి అక్రమాలకు మీద ఫిర్యాదు చేస్తే వారిపై భౌతిక దాడులకు పాలనపడుతున్నారు. తమ పలుకుబడిని ఉపయోగించుకొని అక్రమ కేసులు నమోదు చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రా ప్రాంతానికి చెందిన గిరిజనుల పేరు మీద క్వారీలు కానీ బినీమాలే క్వారీల నిర్వహణ చేస్తున్నారు.

**– రెండేళ్ల నుంచి పోరాటం చేస్తున్నా : పొనిశెట్టి వెంకటేశ్వర్లు, బీజేపీ అధికార ప్రతినిధి, పాల్వంచ**



తోగ్గూడెం క్వారీల విష యమై రెండేళ్ల నుంచి నేను పోరాటం చేస్తున్నాను. తోగ్గూ డెం క్వారీల విషయం మైనింగ్ శాఖకు సంబంధించి కింది స్థాయి అధికారుల నుంచి రాష్ట్రస్థాయి అదికారుల దాకా, జిల్లా కలెక్టర్ అందరికీ ఫిర్యా దు చేసినా. కానీ ఎవరు పట్టించుకోవడం లేదు. ఈ దసరా సెలవులు తర్వాత రాష్ట్ర హైకోర్టులో కూడా కేసు వేస్తా. 23.02.2022న అసిస్టెంట్ డైరెక్టర్ గనులు, భూగర్భశాఖ కొత్తగూడెం అధికారికి వినతి పత్రం అందించారు. 20.04.2022న జిల్లా కలెక్టర్‌ను కలిసి తోగ్గూడెం క్వారీలపై వివరించారు. 26.03.2022న డిప్యూటీ డైరెక్టర్ (వరంగల్) అధికా రిని కలిసి విన్నవించారు. 25.04.2022న డైరెక్టర్ ఆఫ్ గనులు, భూగర్భశాఖ తెలంగాణ అధికారిని కలిసి తోగ్గూడెం క్వారీ గురించి చెప్పారు. 07.06.2022న జాయింట్ డైరెక్టర్ సెంట్రల్ బోర్డు ఇన్వెస్టిగేషన్ తెలం గాణ వారికి స్వయంగా కలిసి తోగ్గూడెం క్వారీలో జరు గుతున్న అవినీతి అక్రమాల గురించి విన్నవించడం జరిగింది.

**– కోర్టులో కేసు నడుస్తోంది: జి. దినేష్ కుమార్, మైనింగ్ ఏడీ**

ప్రస్తుతం తోగ్గూడెంలో రెండు, మూడు క్వారీలు మాత్రమే బాగున్నాయి. మిగిలినవి క్లోజ్ అయ్యాయి. గతంలో జరిమానా విధించాం. ఆ కేసులు కూడా నడుస్తున్నాయి. వీళ్ల చెప్పినవి గవర్నమెంట్ ఏమీ వినడం లేదు. మేం ఇచ్చిన నివేదికలను పరిశీలిస్తోంది. అధికారికంగా మూడు క్వారీలకు అనుమతులు ఉన్నా యి. గుర్తింపు లేని క్వారీల విషయంలో తహసీల్దార్‌కు సమాచారం అందించాం. కాలపరిమితి ముగిసిన వాటిలో తవ్వకాలు చేయవద్దు. కాలం చెల్లిన క్వారీలకు రూ.కోటి పెనాల్టీ కూడా రాశాం.

# మావోయిజం వైపు వెళ్ళకండి

(మొదటి పేజీ తరువాయి..)

అభ్యసించలేక చదువులకు దూరంగా ఉంటున్నారు. ఇటీవల ఆ పాఠశాలకు ఉపాధ్యాయుడిగా వచ్చిన వీరస్వామి విద్యార్థుల అవస్థలు గమనించి గ్రామస్తులు ఉపాధ్యాయులు కలిసి పాఠశాల దుస్థితిపై చర్ల సీఐ రాజువర్మ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో జిల్లా ఉన్నతాధికారుల సూచన మేరకు గ్రామంలో పాఠశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఎస్సై నర్సిరెడ్డి సహాయ సహకారాలతో సుమారు రూ.2లక్షలు వెచ్చించి నూతన పాఠశాలను నిర్మించారు.సోమవారం ఈ పాఠశాల ప్రారంభానికి ఎస్పీ రోహిత్‌రాజ్ విచ్చేసి గ్రామస్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఉద్యమంలోకి వెళ్ళకుండా సమాజంలో ప్రజలు ఏ విదంగా జీవిస్తున్నారు. అని పట్టణ ప్రాంతాలకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులు తెలుసుకోవాలని అన్నారు. అటవీ ప్రాంత గ్రామాలలో ఆనాడు మీరు జీవించడం వలన విద్య, వైద్యం వంటి సౌకర్యాలకు దూరం అయ్యారని, నేడు అటువంటి పరిస్థితి మీ పిల్లలకు రానివ్వకూడదని కోరారు. చిన్ననాటి నుంచే వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తే వృద్ధిలోకి వస్తారని అన్నారు. ఒకప్పుడు బూరుగుపాడు గ్రామానికి రహదారి సౌకర్యం లేదని పాఠశాల నిర్మాణం కూడా లేకపోవడంతో పిల్లలు చదువులకు దూరం అయ్యారని, నేడు అటువంటి పరిస్థితి లేదని అన్నారు. ఇక నుంచి మీ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాలని కోరారు. ఎవరైనా డ్రాప్ అవుట్ విద్యార్థులు ఉంటే స్థానిక పోలీసుల ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయుడిని ఆదేశించారు. డిగ్రీ ఆపై ఉన్నత చదువులు చదివే విద్యార్థిని, విద్యార్థులకు సాయం చేసేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని భరోసా కల్పించారు. వృత్తిలో కఠినంగా కనిపిస్తున్న సమాజ సేవలో ముందు వరుసలో ఉంటామని అన్నారు.

వలస ఆదివాసీ పిల్లల కోసం పాఠశాల నిర్మాణానికి విశేష కృషి చేసిన సీఐ రాజువర్మ, ఎస్సై నర్సిరెడ్డిలను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఓఎస్డీ సాయిమనోహర్ మాట్లాడుతూ ... ప్రజా సేవలో నిత్యం పోలీసు శాఖ పునరంకితమై ఉందని, స్థానికంగా ఏదైనా సమస్య ఉంటే ఇక్కడ పోలీసులకు లేదా జిల్లా పోలీసు ఉన్నతాధికారులకు తెలియపరుస్తే మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. పాఠశాల నిర్మాణానికి కృషి చేసిన స్థానిక సీఐ, ఎస్సైలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ శ్రీనివాస్ ,సీఆర్‌పీఎఫ్ సీఐ బాలకృష్ణ, సీఐ రాజువర్మ, ఎస్సై నర్సిరెడ్డి, స్పెషల్ పార్టీ, సీఆర్‌పీఎఫ్ స్థానిక పోలీసు సిబ్బంది, గ్రామస్తులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్ణశాలలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

తిలకించారు. పర్ణశాల ప్రాశస్త్యాన్ని ఆలయ అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. అనంతరం సీతవాగు సమీపంలో ఉన్న సీతమ్మవారి నారచీరల ప్రదేశాన్ని సందర్శించి ఆ ప్రదేశం ప్రాముఖ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ ... ప్రసాద్ పథకం ద్వారా పనులు పూర్తి చేయాలని, దేవస్థానం చుట్టూ ఖాళీగా ఉన్న ప్రదేశాలలో భక్తులకు నీడనిచ్చే చెట్లను నాటి వాటిని సంరక్షించాలని, పార్కింగ్ ప్రదేశంలో భక్తులు తమ వాహనాలను పార్కింగ్ చేయడానికి తగిన సౌకర్యాలు కల్పించాలని, ఖాళీ ప్రదేశాలలో తులసివనం ఏర్పాటు చేసి ఔషధమొక్కలు, తులసీ, విప్పతీగ, మల్లేరు అశ్వగంధ, తదితర ఔషధ గుణాలకు సంబంధించిన మొక్కలను పెంచి భక్తులకు వాటి గురించి తెలిసే విదంగా చర్యలు తీసుకోవాలని దేవస్థానం అదికారులను, పంచాయతీ అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, ఎంపీడీవో యాదయ్య, ఎంపీవో రామకృష్ణ, పర్ణశాల దేవాలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, సీఐ అశోక్‌బాబు, పలువురు రెవెన్యూ అధికారులు పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

# గిరిజనులకు వైద్య సేవలందిండానికి ప్రభుత్వం ధృఢసంకల్పంతో ఉంది

**-కావాల్సిన వైద్యులు, వైద్యపరికరాల ప్రతిపాదనలను పంపండి**

**-రోగుల పట్ల మర్యాదగా నడుచుకోకపోతే చర్యలు తప్పవు**

**-ఐటిడిప పీవో బీ.రాహుల్**

భద్రాచలం ప్రభాతవార్త:

ఆదివాసీ గిరిజన గ్రామాలలోని మారుమూల ప్రాంత గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృఢసంకల్పంతో ఉన్నందున గిరిజన గ్రామాలలోని సబ్ సెంటర్లలో పీహెచ్సీలలో, కొత్తగా అవసరమైన చోట సబ్ సెంటర్లు, పీఎస్సీల నిర్మాణానికి, అవసరమైన గైనకాలజిస్టులు, డాక్టర్లు వైద్య పరికరాలకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఐటిడిప ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. సోమవారం సాయంత్రం తన ఛాంబర్‌లో ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం



జిల్లాల్లోని మెడికల్ ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఐటీడీఏల పరిధిలోని గిరిజనులు తమ నివాస ప్రాంతాల నుంచి అరగంటలోనే ఆసుపత్రికి చేరుకోవడానికి పీహెచ్సీలు, సబ్ సెంటర్‌లో డాక్టర్లు, సిబ్బంది అవసరమైన చోట బైక్ అంబులెన్సుల ద్వారా మారుమూల ప్రాంతాలలో వైద్య సేవలు అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అలాగే ఐటీడీఏ పరిధిలో వైద్యులు సిబ్బంది కొరత లేకుండా చూడాలని, పీవీటీజీ గిరిజనులకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు చేయాలని అన్నారు. గోదావరి వరద ముంపునకు గురి అయ్యే గిరిజన గ్రామాలు, రోడ్డు సౌకర్యం లేని గిరిజన గ్రామాలలోని గర్భిణీ స్త్రీలను ప్రసవ వేదనకు ముందే పీహెచ్సీలకు తరలించడానికి 108 వెళ్లలేని గ్రామాలకు బైక్ అంబులెన్స్ ద్వారా తరలించే విధంగా చూడాలని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు పొందుపరచాలని అన్నారు. ప్రస్తుతం మనకు టీ హబ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే ఉందని, భద్రాచలానికి మినీ టి హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం సంకల్పించినందున దానికి సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించాలని అన్నారు. మారుమూల ప్రాంతాలలో సబ్ సెంటర్లకి, పిహెచ్సీకి అరగంటలో చేరుకునే విధంగా అవసరమున్న చోట కొత్త పీహెచ్‌సీలు శాంక్షన్ అవుతున్నాయని, పీహెచ్‌కి దూరంలో సీఎస్సీ ఉండాలని, అలాగే హెల్త్ హ్యాబిటేషన్‌ల వారీగా అరగంటలో చేరుకునే విధంగా దారి సౌకర్యం ఉండే విధంగా చూడాలని అన్నారు. ఆర్ అండ్ బి పోలీస్ సహకారంతో నేషనల్ హైవేలలో కానీ మండలాల్లో కానీ గ్రామాలలో కానీ ప్రమాదాలు జరిగిన చోట అంబులెన్స్ సౌకర్యం ఉండే విధంగా చూడాలని అన్నారు. వరద ముప్పు, రోడ్డు కట్ అయ్యే గ్రామాల నుండి గర్భిణీ స్త్రీలను తరిలించి వైద్య సేవలు అందించడానికి స్పెషలిస్ట్ డాక్టర్ల ఏర్పాటు అలాగే గైనకాలజిస్టులు అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేకమైన వార్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. వరదలు, రోడ్లు కట్టయ్యి డాక్టర్లు వెళ్లలేని సమస్య ఉన్న పీహెచ్‌లకు అంబులెన్స్ సౌకర్యం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, మారుమూల ప్రాంత పీహెచ్సీలలో పనిచేసే సిబ్బంది ఆ ప్రాంత గిరిజనుల భాష వచ్చిన వారిని ప్రపోజ్ చేయాలని అన్నారు. సంబంధిత సబ్ సెంటర్లలో పీహెచ్‌ఈలలో పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించి విధులు నిర్వహించాలని, మందుల కొరత లేకుండా చూసుకోవాలని, పిహెచ్సీ పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది ఏఎన్ఎం ఆశా వర్కర్ సక్రమంగా పనులు చేస్తున్నది లేనిది మెడికల్ ఆఫీసర్ పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు. త్వరలో ఐటిడిప పరిధిలోని గిరిజన గ్రామాలలో అన్ని రకాల స్పెషలిస్టుల చేత మెడికల్ క్యాంపు నిర్వహణకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని సంబంధిత మెడికల్ ఆఫీసర్లు మెడికల్ క్యాంపులలో పాల్గొని గిరిజనులకు వైద్య పరీక్షలు చేయాలని అన్నారు. రాత్రిపూట ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల డాక్టర్లు, సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, చుట్టుపక్కల ఉన్న మండలాలలోని పీహెచ్సీల నుండి వస్తున్న రోగులకు వివిధ రకాల టెస్టుల కొరకు ఏరియా ఆసుపత్రి సిబ్బంది సహకరించట్లేదని, బయట టెస్టింగులు చేసుకుని రమ్మంటున్నారని తన దృష్టికి వచ్చిందని, అలాగే మందులు కూడా బయట కొనుక్కోమని సిబ్బంది సూచిస్తున్నట్లు తనకు ఫిర్యాదులు వచ్చాయని, మునుముందు అలా జరగకుండా వచ్చిన ప్రతి ఒక్కరికి సరి అయిన వైద్యం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో భాస్కర్, ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ రామకృష్ణ, డాక్టర్ చైతన్య, వివిధ సబ్ సెంటర్లు పీహెచ్సీల నుండి వచ్చిన డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపై అనుమానితుడుపై నిఘా

### సిసి కెమెరా దృశ్యాలు విడుదల చేసిన పోలీసులు

క్రైమ్ ఖమ్మం అక్టోబర్ 07, ప్రభాతవార్త :

ఖమ్మం నగరంలో కొద్ది రోజులుగా ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై తిరుగుతూ దొంగతనాలకు పాల్పడేది ఇతనే అని గుర్తిస్తూ సిసి కెమెరా దృశ్యాలు పోలీసులు విడుదల చేశారు. నగర పరిధిలోని ఈ బైక్ మీద ఉన్న వ్యక్తి పలు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పోలీసులకు సమాచారం ఉందని పత్రికలకు ఈ ప్రకటన విడుదల చేశారు. దొంగతనాలే లక్ష్యంగా చేసుకొని పలు ప్రదేశాల్లో చోరీలు జరిగిన ప్రాంతాల్ని సిసి కెమెరాలను పరిశీలించిన పోలీసులు నిర్ధారణకు వచ్చి ద్విచక్ర వాహనంపై అనుమానితుడుపై నిఘా ముమ్మరం చేశారు. నగరంలో ఎవరైనా ఈ వ్యక్తిని గుర్తించి సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచడంతో పాటు దొంగతనాల్ని నిర్మూలించడానికి దోహదపడిన వారవుతారని పేర్కొన్నారు. ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తుపడితే నగరంలోని ఏసీపీ 8712659105, ఖమ్మం ఒన్‌టౌన్ 8712659110, టూ టౌన్ 8712659106, ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ 8712659119 నెంబర్లకు సమాచారం అందించి సహకరించాలని ఆయా పోలీస్ స్టేషన్ల యస్‌హెచ్‌వో లు కోరారు.



## నేరాలు-దారుణాలు

### రాష్ట్ర స్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్‌ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం

### - పోలీస్ కమీషనర్ సునీల్‌దత్

క్రైమ్ ఖమ్మం అక్టోబర్ 07, ప్రభాతవార్త :



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) ను పురస్కరించుకొని ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ అదేవిధంగా షార్ట్ ఫిల్మ్‌కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ తెలిపారు. ఇందుకు సంబంధించి పోలీస్ కమీషనర్ వివరాలను వెల్లడిస్తూ (పోలీస్ ఫ్లాగ్ డే) పోలీస్‌అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈ నెల 21న వారోత్సవాలు నిర్వహించబడుతాయని అన్నారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన (3) ఫోటోలు తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్ర స్థాయి పోటీల కోసం ఈ నెల 20వ తేదీలోపు ఖమ్మం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, ఫోటోలను పోలీస్ పిఆర్‌వో కు అందచేయాలన్నారు. ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సాహికు అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన, ప్రకృతి వైపరీత్యాలలో పోలీసుల సేవ, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2023 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సివుంటుంది. మరిన్ని వివరాల కోసం 8712659256 నెంబర్ ద్వారా పీఆర్‌వో ను సంప్రదించాలన్నారు.

## నంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తాం

### - నేరాలు అరికట్టడమే పోలీస్‌శాఖ లక్ష్యం

*- ట్రాఫిక్ నియంత్రణ కోసం నిరంతరం దశల వారీగా తనిఖీలు*

*- 60 బుల్లెట్ వాహనాలు సీజ్*

*- విలేఖరుల సమావేశంలో డీఎస్పీ రెహమాన్*



కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:

కొత్తగూడెం పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాఫిక్ పోలీసులు నిరంతరం దశల వారీగా తనిఖీలు చేపడుతున్నారని, నేరాలు అరికట్టడమే లక్ష్యంగా నంబర్ ప్లేట్లు లేని వాహనాలను తప్పకుండా సీజ్ చేస్తామని కొత్తగూడెం డీఎస్పీ అబునదల్ రెహమాన్ హెచ్చరించారు. సోమవారం కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసుల సారధ్యంలో ప్రజలకు ఎన్నో ఆటంకాలు కలిగిస్తున్న పెద్ద పెద్ద శబ్దాలను చేస్తూ తిరుగుతున్న బుల్లెట్ వాహనాలను పట్టుకున్నామన్నారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలు తిరగడం వల్ల నేరాలు జరిగేందుకు ఎంతో దోహదపడతాయని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాల్సిందిగా కోరారు. ట్రాఫిక్ ఎస్సై నరేష్ నేతృత్వంలో దశల



వారీగా చేపడుతున్న తనిఖీల్లో భాగంగా నంబర్ ప్లేట్లు లేని వాహనాలు, కంపెనీలకు చెందిన సైలెన్సర్లు వాడని బుల్లెట్ వాహనాలు, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపటం, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై మితిమీరిన వేగంతో వస్తున్న వాహనాలను అదుపు చేయడం, వాహనాలు నడిపే సంబంధిత పత్రాలను పరిశీలించడం, వంటి కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ప్రజలందరూ భాగస్వాములై పోలీసు వారి ఇచ్చే సూచనలు పాటిస్తూ ట్రాఫిక్ పోలీసులకు సహకారం అందించాలని అన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు ఎంతో చాకచక్యంగా విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్సై నరేష్‌ను, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అబినందించినట్లు తెలిపారు.

## చిత్తలూరి మాతృమూర్తి మృతి

సత్తుపల్లి,అక్టోబర్ 08, ప్రభాతవార్త :



పిఆర్‌టియు రాష్ట్ర నాయకులు చిత్తలూరి ప్రసాద్ మాతృమూర్తి, చిత్తలూరి తండి చారిటబుల్ ట్రస్టు వృద్దాశ్రయం అధ్యక్షురాలు చిత్తలూరి వీరమ్మ సోమవారం అనారోగ్యం కారణంగా మృతి చెందారు. పట్టణంలోని నేతాజీ రోడ్డు లోని రాజటవర్‌లో నివాసం ఉంటున్న వారి స్వగ్రామానికి వెళ్లి వీరమ్మ పార్థివ దేహానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు అలువాల కరుణాకర్, పింగలి శామ్యుల్, పిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా కార్యదర్శులు ఎండి. రియాజుద్దీన్, ధార ఏసురత్నం పలు స్వచ్ఛంధ సంస్థల బాధ్యులు పిఎల్. ప్రసాద్, గాదిరెడ్డి సుబ్బారెడ్డి, పెనుగొండ రమేష్, ఉపాధ్యాయ సంఘాలు, ఆర్యవైశ్య సంఘం, వడ్డెర సంఘం, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, రాష్ట్ర సాధన జేఏసీ నాయకులు పలువురు హాజరై పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కమల్ మిత్రా మోటార్స్ ప్రారంభించిన డా. మట్టా



సత్తుపల్లి,అక్టోబర్ 08, ప్రభాతవార్త :

పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన నూతనంగా నిర్మించిన కమల్ మిత్రా మోటార్స్ నూతన భవనాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ సోమవారం ప్రారంభించారు. బజాజ్ కమల్ మిత్రా మోటార్స్‌ను డా.దయానంద్ అనుచరులు, కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా సోదరుడు నిర్మించినటువంటి ఈ భవనానికి ఆయనకు, ఆ కుటుంబ సభ్యులకు డా. మట్టా దయానంద్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కొత్తగూడెం సింగరేణి ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, మున్సిపల్ కౌన్సిలర్ గ్రాండ్‌క మౌలాలి, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, మురళీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమహాచండీ దేవిగా కనకదుర్గమ్మవారి దర్శనం

సారపాక, ప్రభాతవార్త :

సారపాకలో సాకేతపురం వర్తకసంఘం ఆధ్వర్యంలో శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాలు జరుగుతున్నాయి. ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేసి కనకదుర్గమ్మ వారిని ప్రతిష్టించి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ తరుణంలో సోమవారం అమ్మవారు శ్రీమహాచండీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని వివిధ రంగుల గాజులతో అలంకరణ చేసి అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి సౌందర్యలహరి పారాయణం సాకేతపురి మాతృ మండలచే నిర్వహించారు. అనంతరం తీర్ధ ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కేసులు

### - ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్ పోలీస్ బృందాలు ముమ్మర తనిఖీలు

క్రైమ్ ఖమ్మం అక్టోబర్ 07, ప్రభాతవార్త :



జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సోమవారం నగరంలో ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్ పోలీసు బృందాలు సంయుక్తంగా ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఈ రెండు శాఖలు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో నెంబర్ ప్లేట్ లేనటువంటి 55 ద్విచక్ర వాహనాలను గుర్తించి యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. పోలీసుల తనిఖీల్లో అట్టి వాహనాలను నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించి కేసు నమోదు చేశారు. ఇటీవలీ కాలంలో ఛైన్ స్నాచింగ్, దొంగతనాలు చేసే నిందితులు పోలీసుల నుండి, సిసి కెమెరాల నుండి తప్పించుకోవడానికి ద్విచక్ర వాహనాల నెంబర్ ప్లేట్లను తొలగిస్తున్నారని ఏసీపీలు శ్రీనివాసులు, మల్లయ్య తెలిపారు. నకిలీ పత్రాలు సృష్టించి చోరీ చేసిన వాహనాలను తక్కువ ధరకు విక్రయిస్తూ ఎక్కువ నేరాలకు పాల్పడుతున్నారని ఎవరైనా వ్యక్తులు కొనుగోలు, అమ్మకాలు చేసిన ఎడల రిజిస్ట్రేషన్ మార్పు చేసుకోవాలని వివరించారు. చాలామంది ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి నెంబర్ ప్లేట్లను వంచి, ముసుగు వేసిన వాహనాలను సీజ్ చేసి కేసును నమోదు చేస్తామన్నారు. ప్రస్తుత పరిస్తులలో పట్టుబడిన వాహనాలు, వాహన పత్రాలు, చాయిస్ నెంబర్లు తనిఖీ చేస్తూ చోరీకి గురైనా వాహనాలు ఏమైనా ఉన్నాయో లేదో పోలీసులు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మైనర్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ మీద ప్రత్యేక దృష్టి పెట్టామని ఒకవేళ మైనర్లకు వాహనాలు ఇచ్చినా యంవి యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని తద్వారా నేరం రుజువైతే జైలుశిక్ష, జరిమానా తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ మోహన్‌బాబు, టాస్క్‌ఫోర్స్ సీఐలు రామకృష్ణ, సాంబశివరావు, ఎస్ఐలు రవి, సాగర్, రాము పాల్గొన్నారు.




## ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు ప్రతిస్పందన చేయూత

చర్ల, ప్రభాతవార్త : చదవాలని సంకల్పం ఉంది. ఆర్థిక స్థోమత కారణంగా చదువుకోలేని విద్యార్థులకు సాయం అందించేందుకు ప్రతిస్పందన ఎడ్యుకేషన్ సొసైటీ కృషి చేస్తుంది. ప్రతి ఏడాది లాగే ఈ సంవత్సరం విద్యార్థుల నుంచి ఆర్థిక సహాయం అందించేందుకు దరఖాస్తులను స్వీకరిస్తుందని ప్రతి స్పందన సేవా ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు షేక్ షాజహాన్, సంఘ సభ్యుడు నీలి ప్రసాద్, సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, బీఎస్సీ (నర్సింగ్), డీఎస్సీ (అగ్రికల్చర్), బీ.ఎడ్, వృత్తి విద్యాకోర్సులు, ఎంబీబీఎస్ ,మరియు ఇంటర్ 70 శాతం పైగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులు ఈ నెల 13వ తారీఖు లోగా ధరఖాస్తు చేసుకోవాలని, అట్టి ధరఖాస్తులను నీలి ప్రసాద్, ఆటో మొబైల్ షాపు వద్ద ఇవ్వాలని కోరారు.

## వర్గీకరణను రద్దు చేయండి



చర్ల, ప్రభాతవార్త : దేశంలో అట్టి పీడిస్తున్న కులవివక్ష, పేదరికం, నిర్మూలించకుండా కులాలను వర్గీకరిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయా అని బహుజన సమాజ్ వాద్ పార్టీ జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దేశ ప్రజలను పట్టి పీడిస్తున్న కులవ్యవస్థ, పేదరికం నిర్మూలించడానికి ప్రజాస్వామ్యయుతంగా ఏర్పడుతున్న ప్రభుత్వాలు కులనిర్మూలనకు, పేదరిక నిర్మూలనకు పాటుపడకుండా మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ రాజ్యాంగ మౌళిక సూత్రాలను అపహాస్యం చేస్తూ సాగిస్తున్న పాలన ద్వారా దేశంలో అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని అన్నారు. రాజ్యాంగం గొప్ప శిల్పి అంబేద్కర్ చేసిన విధంగా కులనిర్మూలన చేసి భూమిని పరిష్కరణలను జాతీయం చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని, సమస్య లోటుపాట్లను అధ్యాయనం చేయకుండా వ్యక్తులను, సంస్థలను నిర్మూలిస్తే సమస్య పరిష్కారం కాదని అన్నారు.

## అనారోగ్యంతో జీపీఎంఎస్ ఉపాధ్యాయుడు మృతి



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని చిన్నఆర్లగూడెం గ్రామంలో జీపీఎంఎస్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కొర్సా జోగారావు (50) సోమవారం హైద్రాబాద్‌లో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఇటీవల అనారోగ్యానికి గురైన ఉపాధ్యాయుడు జోగారావు హైద్రాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండె పోటుతో మరణించాడు. ఆయన మృతిపట్ల టీపీటీఎఫ్, జిల్లా కమిటీ, మండల కమిటీ నాయకులు సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బూటారి రాజు మాట్లాడుతూ ... టీపీటీఎఫ్ సంఘంలో ఉండి ఉపాధ్యాయుల సమస్యలపై కృషి చేసి విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ మంచి పేరును సంపాదించుకున్న జోగారావు మృతి తీరనిలోటని ఆయన అన్నారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బీ.రవి, కార్యదర్శి పీ.రామకృష్ణ, రామచంద్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు

చర్ల, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా సోమవారం మహాలక్ష్మి అలంకారంలో ఉన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం కుంకుమార్చన, తదితర తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను శాస్త్రయుక్తంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల చెందిన భక్తులు దేవాలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, ఆలయ అర్చకులు కిరణ్‌కుమారాచార్యులు, నర్సింహాచార్యులు, శ్రీరంగం వెంకటాచార్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేస్తాం

**-నారాయణరావుపేటలో ట్రైబల్ మ్యూజియం అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం**

**-ఏజెన్సీలో మారుమూల గ్రామం నారాయణరావుపేట గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని మారుమూల గ్రామమైన నారాయణరావుపేట, బొజ్జిగుప్ప గ్రామాలను జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ సోమవారం ఆయన సందర్శించి ఆదివాసీ గ్రామ ప్రజలతో మాట్లాడారు. దుమ్ముగూడెం మండలంలోని నారాయణరావుపేట, బొజ్జిగుప్ప గ్రామాల్లో ఆదివాసీ సాంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ట్రైబల్ మ్యూజియం నిర్మించి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలనే ఐటిడిఏ అధికారుల ఆలోచన మేరకు ఆ రెండు గ్రామాలకు చెందిన ప్రజలు ఇటీవల జిల్లా కలెక్టర్‌ను కలిసి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని విన్నవించుకున్నారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆ ప్రాంతాన్ని పరిశీలించడానికి దుమ్ముగూడెం మండలంలో పర్యటించారు. తొలుత నారాయణరావుపేట గ్రామస్తులు జిల్లా కలెక్టర్ గ్రామానికి రాగానే ఆదివాసీ సాంస్కృతి సంప్రదాయాలతో గ్రామంలోనికి ఆహ్వానించారు. నిత్యం గ్రామ సమీపంలో నీటితో కళకళలాడే వాగును గ్రామస్తులను కలిసి ఆయన పరిశీలించారు. పచ్చని చెట్లతో నీటి వనరులతో జలకళ సంతరించుకున్న ఆ ప్రాంతంలో చెక్‌డ్యాంను నిర్మించాలని, వాగులో చెక్‌డ్యాంను నిర్మిస్తే మరింతగా జలకళ సంతరించుకుంటుందని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. అనంతరం నారాయణరావుపేట గ్రామంలో గతంలో ఆదివాసీ పెద్దలు మట్టితో నిర్మించుకున్న ఇండ్లను పరిశీలించారు. చాలా చూడముచ్చటగా ఇండ్లు నిర్మాణాలు ఉన్నాయని, ఇదే నమూనాతో గ్రామంలో మరిన్ని ఇండ్లు నిర్మాణాలు చేయాలని, ట్రైబల్ మ్యూజియం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందితే ఈ ప్రాంతానికి అనేకమంది టూరిస్టులు వస్తారని, టూరిస్టులకు ఉపయోగపడేలా ఆదివాసీ సాంప్రదాయాల ప్రకారం జొన్నజావా, రాగిజావ, పచ్చకూర, అటవీ దుంపలు, తదితర ఆహారాలు వారికి అందేలా తయారు చేయాలని గ్రామస్తులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఖర్చులతో కొంతమందిని బెంగుళూరుప్రాంతం పంపించి శిక్షణ ఇప్పిస్తామని మట్టి ఇటుకలు, కూరగాయల పెంపకం, వెదురుబొమ్మలు, తదితర వస్తువులు తయారు చేసే విధంగా శిక్షణ ఇప్పిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆదివాసీలు నిర్మించుకున్న గరకతో కప్పిన ఇండ్లను పరిశీలించారు. ఇండ్ల నిర్మాణంలో గోడకు వెళ్ళిన ముగ్గులను ఆయన ఆసక్తిగా తిలకించి ఇంట్లో ఉండే చల్లదనాన్ని ఆస్వాదించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. సుమారు రెండు గంటల పాటు ఆ ప్రాంతంలో గడిపిన జిల్లా కలెక్టర్ గ్రామం మొత్తం కలియ తిరిగి ఇక్కడ ఉన్న ఆహ్లాదకరమైన వాతావరణం పర్యాటకులను ఆకర్షిస్తుందని, గిరిజన సాంప్రదాయాలు, సాంస్కృతులు ఉట్టిపడేలా ఆదివాసీల విల్లంబులు, క్రతమంచాలు, ఎడ్లబండ్లు, డోలు నృత్యాలు, అడవులను తలపించేలా చెట్లను పెంచి టూరిస్టులను ఆకర్షించాలని, ఆదివాసీల సాంప్రదాయాలను, సంస్కృతులను కాపాడుకోవాలని ఆయన గ్రామస్తులకు తెలిపారు. ఈ గ్రామ ప్రజలు తమ సూచనలు, సలహాలు పాటించి పాత కాలపు వంటకాలను టూరిస్టులకు అందించాలని, పాతకాలపు ఎండ్ల బండ్లును తయారు చేసి ప్రకృతి సిద్ధంగా పండే పంటలను వేయాలని ఆయన గ్రామస్తులకు సూచించారు.

**-గ్రామంలో సమస్యలు కలెక్టర్ దృష్టికి ..**

నారాయణరావుపేట గ్రామానికి చెందిన గ్రామపెద్ద కోరం బొర్రయ్య కలెక్టర్ దృష్టికి పలు సమస్యలను తీసుకు వచ్చారు. ఈ ప్రాంత రైతాంగం త్రిఫేజ్ విద్యుత్ కోసం డీడీలు చెల్లించామని, ఇంతవరకు త్రిఫేజ్ విద్యుత్ సరఫరా లేదని కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. అలాగే ఈ ప్రాంతంలోని సుమారు 70 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న 15/1సీ సర్వే నెంబర్‌లోని సుమారు 200ల ఎకరాలకు 1990లో డీ ఫారం పట్టాలు రైతులు పొందారని, కానీ తెలంగాణ పట్టాపాసుపుస్తకాలు రైతులకు అందక ప్రభుత్వ పథకాలకు నోచుకోవడం లేదని, ఆ రైతాంగానికి పట్టా పాస్‌పుస్తకాలు అందించాలని ఆయన దృష్టికి తీసుకు వెళ్ళారు. సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ రైతాంగానికి హామీ ఇచ్చారు. అనంతరం ఆ గ్రామస్తులు కోరం బొర్రయ్య పండిస్తున్న ములకతోటను, చేపల చెరువును కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, ఎంపీడీవో యాదయ్య, ఎంపీవో రామకృష్ణ, గ్రామస్తులు కోరం బొర్రయ్య, పిలకా నాగేందర్‌రెడ్డి, పలువురు గ్రామపెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ మృతి కారకులపై చర్యలు తీసుకోవాలి

**-ఏరియా ఆసుపత్రిముందు కుటుంబసభ్యుల ధర్నా**

**-ఆందోళనకు సీపీయం, కాంగ్రెస్, ఐద్వా మద్దతు**

**-స్పందించిన ఎమ్మెల్యే, ఐటిడిఏ పీవో**

**-మృతురాలి భర్తకు, చెల్లెలకు ఉద్యోగం, కూతురికి చదువు బాధ్యత హామీ**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలం చింతగొప్ప గ్రామానికి చెందిన ఉయికా చిన్నక్క అనే గర్భిణీ మహిళ ప్రసవం నిమిత్తం దుమ్ముగూడెం పీహెచ్‌సీకు రాగా పరీక్షించిన వైద్యులు ఆరోగ్యం నిలకడగా ఉందని, ప్రసవం పీహెచ్‌సీలో చేయడానికి ప్రయత్నించగా ప్రసవం కాకపోవడంతో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం చిన్నక్క మృతిచెందింది. దీంతో కుటుంబసభ్యులు, గ్రామస్తులు చిన్నక్క మృతికి పీహెచ్‌సీ వైద్యసిబ్బంది కారణమంటూ పీహెచ్‌సీ ఎదురుగా ఆందోళన చేపట్టారు. సంఘటన స్థలానికి సీఐ దోమల రమేష్ చేరుకుని జరిగిన సంఘటనపై రాతపూర్వకంగా ఫిర్యాదు ఇవ్వమని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని, కారకులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పడంతో ఆందోళన విరమించారు. ఈ విషయంపై కుటుంబసభ్యులు ఫిర్యాదు ఇవ్వగా సీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గర్భిణీ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించగా ...

కుటుంబసభ్యులు ఏరియా ఆసుపత్రి ముందు పలు డిమాండ్‌లతో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఆందోళనకు సీపీయం, కాంగ్రెస్, పార్టీలతో పాటు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) సంపూర్ణ మద్దతు తెలిపి ఆందోళనలో పాల్గొన్నారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రి ముందు నాలుగు గంటల పాటు ఆందోళన జరిగిన తరువాత భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు వచ్చి వారితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేతో పాటు గ్రామస్తులందరూ ఐటిడిఏ పీవోను కలిసి తమ ఆవేదనను తెలియజేయడంతో ఆయన వెంటనే స్పందించి మృతురాలి కుటుంబంలోని భర్తకు, చెల్లెలకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామని, రెండు సంవత్సరాల కూతురు చదువుకు సంబంధించిన అన్ని బాధ్యతలు తీసుకుంటామని, తక్షణమే డాక్టర్ పోస్టు భర్తీ చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తక్షణ సహాయం కింద దహన సంస్కారాలకు దుమ్ముగూడెం వైద్య సిబ్బంది నుంచి రూ.20వేలు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మరో రూ.10వేలు సహాయం అందించారు. ఎమ్మెల్యే, పీవోల హామీలతో ఆందోళన విరమించారు. ఆందోళన కార్యక్రమంలో సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, ఎం.బీ.నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులుయలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, గద్దం స్వామి, బండారు శరత్‌బాబు, ఐద్వా నాయకులు డీ.సీతాలక్ష్మి, నాదెళ్ళ లీలావతి, సున్నం గంగా, జీవన జ్యోతి, మచ్చా రమా, ఏ.జే.గౌతమి, వై.పూర్ణ, జీ.రాధా, కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు వీరమాచినేని వినీల్‌కుమార్, చింతగుప్ప మాజీ సర్పంచ్ కట్టం కృష్ణ, గర్భిణీ భర్త కృష్ణ, పాయం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్రదేశం అండదండతోనే పాలస్తీనాపై మారణకాండ
## కొత్తగూడెంలో వామపక్ష నేతల నిరసన ర్యాలీ



*కొత్తగూడెం, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:*

అగ్రదేశం అమెరికా అండతోనే పాలస్తీనాపై ఇజ్రాయేల్ మారణహోమం సృష్టిస్తోందని, దీనిపై ప్రపంచ దేశాలు స్పందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, చంద్రన్నవర్గం నుంచి బానోత్ ఊక్లా, సీపీఎం నుంచి ఏజే రమేష్, ఎన్డీ నుంచి గోపాలరావు, గౌని



నాగేశ్వరరావులు అన్నారు. ఇజ్రాయేల్ దుశ్చర్యలను నిరసిస్తూ పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలుపుతు జాతీయ వామపక్ష పార్టీల పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని శేషగిరి భవన్ నుంచి బస్టాండ్ సెంటర్ మీదుగా రైల్వే స్టేషన్ వరకు నిరసన ర్యాలీ జరిగింది. పాలస్తీనా ప్రజలపై అత్యంత క్రూరంగా కిరాతకంగా ఇజ్రాయేల్ దాడులకు పాల్పడుతోందని, ఈ ఏడాది కాలంగా ఈ మారణహోమం జరుగుతున్నా ప్రపంచ దేశాలు నోరు మెదపకుండా అమెరికాకు భయపడుతున్నాయని అన్నారు. ఏడాది కాలంగా సుమారు 44 వేల మంది ఇజ్రాయేల్ దాడిలో బలయ్యారని అన్నారు. పాలస్తీనాపై జరుగుతున్న మారణహోమంపై కేంద్రం స్పష్టమైన ప్రకటన చేసి వారికి అండగా నిలబడాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ సంస్థలు ప్రపంచ దేశాలు సనపందించి పాలస్తీనాలో శాంతిని నెలకొల్పి వారికి స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సలిగంటి శ్రీనివాస్, లిక్కి బాలరాజు, కందగట్ల సురేందర్, నిమ్మల రాంబాబు, ఉమర్, కంచర్ల జమలయ్య, పూర్ణచందర్‌రావు, వాసిరెడ్డి మురలి, రత్నకుమారి, ఫహీం, మాచర్ల శ్రీనివాస్, నూనావత్ గోవిందు, నేరెల్ల సమైక్య, బోయిన విజయకుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటీఐ కోర్సుల్లో ప్రవేశానికి ఆరో విడత ధరఖాస్తులకు ఆహ్వానం



*రుద్రంపూర్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:*

ఈ విద్యా సంవత్సరానికి 25 ప్రభుత్వ ఐటీఐలో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్, 6 కొత్త కోర్సులలో ప్రత్యక్ష ప్రవేశానికి నోటిఫికేషన్ జారీ చేసింది. ధరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 9వ తేదీ వరకు అవకావం ఉందని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని కొత్తగూడెం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకొనని వార, ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకొని కూడా సీట్లు కేటాయింపు కానీ వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇప్పుడు తెలపబడిన ఆరు కొత్త కోర్సులలో కొత్తగూడెం ప్రభుత్వ ఐటీఐలో సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కొత్వాల - అమ్మవారి ఊరేగింపులో భక్తులు



*పాల్వంచ టౌన్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:*

శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పాత పాల్వంచ గడియకట్టలోని శ్రీ మైసమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకిలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పాత పాల్వంచ పురవీధుల్లో ఊరేగించారు. రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ , డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఆయన సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని అమ్మవారి పల్లకి మోశారు. పూజారులు పురాణం సుమన్‌కుమార్ శర్మ, పవన్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో మసనం శరత్, వంగారమేష్, కోసూరి కిరణ్‌కుమార్, మల్లేష్, కరుకుల సతీష్ పాశం నాసరయ్య, మాలోత్ కోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డే, బతుకమ్మ వేడుకలకు తగిన ఏర్పాట్లు చేయాలి



*రుద్రంపూర్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:*

ఈ నెల 9వ తేదీన రుద్రంపూర్ ప్రగతిమైదానంలో జరిగే ఫ్యామిలీ డే, బతుకమ్మ వేడుకల కోసం తగిన ఏర్పాట్లు చేయాలని ఏరియా ఎస్‌వోటు జీఎం జీవీ కోటిరెడ్డి అన్నారు. ఏరియా జీఎం శాలెంరాజు ఆదేశాల మేరకు ఏరియాలోని ప్రగతి మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను



సోమవారం ఆయన పరిశీలించారు. ఏజీఎం సివిల్ రామకృష్ణ, ఏరియా వర్క్‌షాప్ ఇంజనీర్ అనీల్, డీజీఎం శివకేశవరావులతో కలిసి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఫ్యామిలీ డే, సద్దుల బతుకమ్మకు వేలాది మంది మహిలలు వచ్చే అవకాశం ఉందని, వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా, నిమజ్జన ఘాట్ వద్ద లైట్లు ఏర్పాట్లు చేయాలని అనాననరరు. ఈ కార్యక్రమంలో అచ్యుతా రామయ్య, మజ్జి మురళి, శ్రీనివాసరావు, అనంతరామయ్య, సాగర్‌లు పాల్గొన్నారు.

### బతుకమ్మల నిమజ్జనం కోసం తగిన ఏర్పాట్లు చేయాలి





*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:*

దసరా పండుగను పురస్కరించుకొని బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు కొత్తగూడెం పట్టణంలోని మూడో వార్డు పాత కొత్తగూడెం, 12వ వార్డు గోధుమవాగు వద్ద పుష్కర ఘాట్ల వద్ద మహిలలకు ఇబ్బందులు ఏర్పడకుండా తగు ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అన్నారు. ఈ మేరకు మున్సిపల్ ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగం అధికారులకు తగు సూచనలు చేశారు. పోస్టాఫీస్ సెంటర్ వద్ద, వార్డు 3 పాత కొత్తగూడెం, వార్డు 12 గోధుమవాగు వద్ద జరుగుతున్న పనులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ పరమేష్ యాదవ్, దుర్గ, సుదాకర్, సిబ్బంది పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం



*జూలూరుపాడు, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ కిషాన్ మోర్చా జాతీయ కార్యదర్శి, కేరళ రాష్ట్ర ఇంచార్జి గోలి మదుసూధన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని, రైతులకురెండు లక్షల రుణమాఫీ, 20 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ చేసిందని, రైతులకు పెట్టుబడి సాయం 15 వేలు ఇవ్వకుండా మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెసూనత ఉద్యమాల్ని ఉద్ధృతం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఒక ఎకరానికి రూ.18500 ఎరువులు మీద సబ్సిడీ అందిస్తోందని, వడ్లకు మద్దతు ధర క్వింటాకు రూ.2300, పత్తికి క్వింటాకు రూ.7500 కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నయాపైసా ఖర్చు చేయకుండా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పైసలతో సోకులు పడుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ ప్రసాద్ తివారి, చిలుకూరి రమేష్, శ్యాం రాతోడ్, నెల్లూరు కోటేశ్వరరావు, మాదినేని సతీష్, తెల్లం నరసింహారావు, దుద్దుకూరి కార్తీక్‌లు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలో బతుకమ్మ సంబురాలు



*జూలూరుపాడు, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:*

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబురాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న మహిళా సిబ్బంది అందరూ సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. డాక్టర్ వెంకటేశ్వర్లు, సీహెచ్‌వో రామకృష్ణ, హెచ్‌ఎస్ వరలక్ష్మీ బాయి, హెచ్‌వీ ప్రియదర్శిని, రాధిక, ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న అధికారులు

*రుద్రంపూర్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:*

ఏరియా వర్క్‌షాప్‌లో హెచ్‌వోడీ టి.శ్రీకాంత్, డీజీఎం ఆధ్వర్యంలో జరుగుతున్న అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం అన్నదానం చేశారు. ఏరియా జీఎం శాలెంరాజు, ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, ఐఎన్‌టీయూసీ నుంచి రజాక్, ఇతర అధికారులు పాల్గొని పూజలు చేశారు. అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు శంకర్, అనీల్, ఉపేందర్‌బాబు, పిట్ కార్యదర్శులు సత్తార్‌పాషా, మధు, కృష్ణ, టెంపుల్ కమిటీ మెంబర్లు రాంచందర్‌రావు, ఈశ్వరరావు, బింగి గోపాల్, కొప్పుల కుమార్, పద్మావతి, గౌరి వరప్రసాద్, బాబుద్దీన్, శ్రీహరి, రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# ధనలక్ష్మి అలంకారంలో అభయమిచ్చిన శ్రీలక్ష్మీతాయారమ్మ వారు

## -నేడు ధాన్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్న అమ్మవారు





భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రీదేవీశరన్నవరాత్రోత్సవ ప్రయుక్త విజయదశమి వేడుకలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ అష్టలక్ష్మి అలంకారాలలో దర్శనమిస్తుండగా ... సోమవారం ధనలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చి భక్తులకు అభయమిచ్చారు. అర్చకస్వాములు ముందుగా ఉదయం అమ్మవారి సన్నిధిలో అభిషేకం, అమ్మవారిని ధనలక్ష్మి అలంకారం గావించి





భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మధ్యాహ్నం కుంకుమార్చన, విశేషదర్బారు సేవ, నివేదన, మంత్రపుష్పం, భక్తులకు ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం శ్రీరామాయణంలోని బాలకాండ పారాయణం చేశారు. అర్చకస్వాములు ఈ సందర్భంగా ధనలక్ష్మి అలంకార విశిష్టతను వివరించారు. ధనం మూలం మిదం జగత్ .. ధనం అంటే కేవలం డబ్బు మాత్రమే కాదు. విద్య, బలం, కీర్తి, మొదలైనదంతా ధనమే. ధనం ముఖ్యంగా మూడు రకాలు విద్యాధనం, హారిణ్యధనం, శక్తి ధనాలను అమ్మవారు ప్రసాదిస్తుందని, కాబట్టే అమ్మకు ధనలక్ష్మి అని పేరు అని వివరించారు. అనేకమంది మహిళలు అమ్మవారి ముందు సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో అదేవిధంగా నేడు శ్రీలక్ష్మీతాయారమ్మవారు ధాన్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## శోభయమానంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం శోభయమానంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు అమరవాది మధు, పొడిచేటి రామభద్రాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# నేడు బతుకమ్మ సంబురాలు

## - పాల్గొననున్న డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు



పాల్వంచ టౌన్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యోగ, ఉపాద్యాయ, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ఐడీవోసీ ఆవరణలో ఘనంగా బతుకమ్మ సంబురాలు జరుగుతాయని, దీనికి జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లు కుటుంబ సభ్యులతో సహా అందరూ హాజరు కావాలని టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ అమరనేని రామారావు పిలుపునిచ్చారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడతూ... టీజీఈజేఏసీ జిల్లా కన్వీనర్ సంగం వెంకటపుల్లయ్య మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపుకునే బతుకమ్మ పండుగను ఉద్యోగ, ఉపాద్యాయ పెన్షనర్లు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. జిల్లా స్థాయి అధికారులతో పాటు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు, ఎంపీ రఘురాంరెడ్డి హాజరవుతున్నారని అన్నారు. టీజీఈజేఏసీ భాగస్వామ్య పక్షమైన సీపీఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. రేపు ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న బతుకమ్మ సంబురాలకు జిల్లాలోని ఉద్యోగ, ఉపాద్యాయ, పెన్షనర్లు కుటుంబ సభ్యులతో సహా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాణి, రాజశేఖర్, భార్గవ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉల్వనూరు సీఎస్ఐ చర్చిలో ఘనంగా స్త్రీల మైత్రీ వేడుక



పాల్వంచ టౌన్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:

పాల్వంచ మండలం ఉల్వనూరు సీఎస్ఐ చర్చిలో స్త్రీల మైత్రీ పండుగ ఘనంగా నిర్వహించారు. సీతారాంపట్నం చైర్మన్ వి.బాలస్వామి, స్త్రీలమైత్రి వారి ఆధ్వర్యంలో స్త్రీల కూడికను నిర్వహించారు. ముఖ్య ప్రసంగీకులుగా విచ్చేసిన రేచల్ ఇజ్రాయేల్ రెడ్డి స్త్రీలను ఉద్దేశించి వాక్యోపదేశం చేశారు. స్త్రీలు, పురుషులు పిల్లలు పాల్గొని ఆటపాటలతో అలరించారు. భక్తిశ్రద్ధలతో వాక్యాన్ని విన్నారు. ప్రత్యేకంగా స్త్రీలు ఆటలు ఆడి బహుమతులు గెలుచుకున్నారు. పండుగ విందు ఏరానపటు చేసుకొని స్వీకరించారు. పాస్టర్ వెంకట్రావ్, సుందరమ్మ, కొండా నూకరాజు, అమృతరావు, బరగడి అమృత, తోకల మేరీ, జ్యోతి, పంతులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్‌లు లేని 8 బైక్‌లు సీజ్

నేలకొండపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త:




నెంబర్ ప్లేట్‌లు లేకుండా రోడ్‌ల పై తిరుగుతున్న 8 బైక్‌లను సీజ్ చేసినట్లు నేలకొండపల్లి ఎస్సై జి.సంతోష్ సోమవారం స్థానిక విలేకరులకు తెలిపారు. నెంబర్ ప్లేట్‌లు లేకుండా బైక్‌లు నడుపుతున్న వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చి చలానాలు వేసినట్లు ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా నెంబర్ ప్లేట్ ఉన్న బైక్‌లు మాత్రమే నడపాలని ఆయన చెప్పారు. నెంబర్ ప్లేట్ లేకుండా ఎవ్వరైనా బైక్‌లు నడిపితే అట్టి వారి పై కేసులు నమోదు చేసి బైక్‌లు సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## కొల్లి ఫౌండేషన్ చేయూత





లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:

మండలంలోని మైలారం పంచాయతీకి చెందిన రెబ్బ రామచంద్రరావు సతీమణి మల్లికాంబ పక్షవాంతో మంచాన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి బాదితురాలిని పరామర్శించారు. ఆరోగ్య పరిస్తితిని తెలుసుకొని 25 కేజీల బియ్యంతో, నిత్యావసరాలు అందించారు. నిస్సాహాయులైన వారికి సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రూప్లా నాయక్, జలీల్ పాషా, బొబ్బల రమేష్, కుంజా రాంబాబు పాల్గొన్నారు.


## జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా జోగారావు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలో జిల్లా కబడ్డీ అసోసియేసన్ ఆధ్వర్యంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో సామాజిక స్పృహ కలిగిన అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న ప్రతీ ఒక్కరికీ ఉచిత వైద్యం, విద్య, ఉపాధి కల్పించాలని డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు ద్వారా సేవలు అందించిన, అనేక సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటునర్న జేఏసీ రాష్ట్ర నాయకుడు, విద్యావంతుడు మోదుగు జోగారావు జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు అబినందనలు తెలిపారు.

## జిల్లా కోర్టు ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలు



కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:

జిల్లా కోర్టు ప్రాంగణంలో సోమవారం రాత్రి బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. జిల్లా జడ్జి పాటిల్ వసంత్ పాల్గొని వేడుకలను ప్రారంబించారు. ఆటపాటలతో సాంస్కృతి, సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ పండుగను సంబురాలో



జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ అథారిటీ సెక్రటరీ గొల్లపూడి భానుమతి, మొదటి అదనపు జుడీషజయల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.సుచరిత, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పీవీడీ లక్ష్మీ, లావణ్య, విశ్వశాంతి, బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, దూదిపాల రవికుమార్, నల్లమల ప్రతిభ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ నిరంజన్ రావు తదితరులు పాల్గొన్నారు.,

## అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేయాలి



బోనకల్, అక్టోబర్ 07, ప్రభాతవార్త

మండల పరిధిలోని 22 గ్రామాల్లో అర్హులైన పేదలందరికీ పక్కా గృహాలు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో సోమవారం ఎంపిడిఓ వ్యాకరణం వెంకట సుబ్రమణ్య శాస్త్రికి వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామానికి 10 నుంచి 15 ఇండ్లను మంజూరు చేసిందని, కానీ ఆ ఇండ్లను కూడా అర్హులైన వారికి కాకుండా కేవలం ఆ పార్టీ కార్యకర్తలకే మంజూరు చేసిందన్నారు. దీనివల్ల అనేక మంది పేదలు ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామసభల ద్వారానే లబ్దిదారులను ఎంపిక చేయడం వల పేదలకు లబ్ది చేకూరుతుందన్నారు. గత పది ఏండ్లుగా ప్రభుత్వం పక్కా గృహాలు మంజూరు చేయకపోవడం వల్ల ఈ పదేండ్లలో అనేక కుటుంబాలు పెరిగాయన్నారు. ఒకే ఇంటిలో మూడు కుంటుంబాలు నివసిస్తున్నాయన్నారు. అర్హులైన వారందరికీ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, పెద్దపోలు కోటేశ్వరరావు, సిపిఎం పెద్దబీరవోలుగ్రామశాఖ కార్యదర్శులు చింతల చెర్వు రమేష్, పెద్దపోలు రామారావు, ఇండ్లు లేని పేదలు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవార్ల సేవలో ఎమ్మెల్యే డా.తెల్లం



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు, ప్రవీణ దంపతులు పలు మండపాల వద్ద అమ్మవారిని దర్శించుకుని పీటలపై కూర్చొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పాతమార్కెట్‌లోని వర్తకసంఘం ఏర్పాటు చేసిన శ్రీకనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే డా.తెల్లం దంపతులకు వర్తక సంఘం సభ్యులు కలిగినిడి మధు, కలిగినిడి వినోద్‌లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆదర్శనగర్ కాలనీలోని శ్రీకనకదుర్గ అమ్మవారి మండపాన్ని ఎమ్మెల్యే దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. మండల కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఎమ్మెల్యే వెంట కొండిశెట్టి కృష్ణమూర్తి, ఎం.డి.నవాబ్, భీమవరపు వెంకట్‌రెడ్డి, సరిత ఉన్నారు.

## ధాన్య లక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీమహాలక్ష్మి అమ్మవారు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రావలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు సమీపంలోని బ్రాహ్మణవీధిలో ఏర్పాటు చేసిన శ్రీమహాలక్ష్మి అమ్మవారి మండపం వద్ద శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారు సోమవారం





ధాన్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనేకమంది మహిళా భక్తులు అమ్మవారి ముందు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఆదివారం మండప కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా భద్రావలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఉప ప్రధానార్చకుడు కోటి రామస్వరూప్ ప్రారంభించారు. అనేకమంది భక్తులు అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో మండప కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తొర్లపాడు-తొండలగోపవరం రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి



మధిరరూరల్, అక్టోబరు 7, ప్రభాతవార్త:

వరదల్లో కొట్టుకుపోయిన తొర్లపాడు-తొండలగోపవరం రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సీపీఎం జిల్లా నాయకుడు శీలం నర్సింహారావు డిమాండ్ చేశారు. సోమవారం ప్రమాదకరంగా ఉన్న రోడ్డును సీపీఎం నాయకుల బృందంతో కలిసి ఆయన పరిశీలించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈ రోడ్డుకు మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చి నెలరోజులు గడిచినా ఆచరణలో అమలుకు నోచుకోలేదని విమర్శించారు. రద్దీగా ఉండే ఈ రోడ్డుపై ఇప్పటికే చాలామంది వాహనదారులు ప్రమాదాల బారీనపడ్డారని పేర్కొన్నారు. ఈ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మందా సైదులు, మద్దాల ప్రభాకర్, పూట్ల శంకర్‌రావు, తేల్లప్రోలు రాధాకృష్ణ, పల్లికంటి విల్సన్, చేబ్రోలు బాబూరావు పాల్గొన్నారు.

## పాలస్తీనా ప్రజలకు అండగా ఇజ్రాయిల్ చర్యలను ఖండించాలి



ఎర్రుపాలెం, అక్టోబర్ 7, ప్రభాతవార్త:

పాలస్తీనా ప్రజలపై జరుగుతున్న మారణహోమం తీవ్రతరం అవుతుందని సంవత్సరాది కాలం నుంచి వందలాదిమంది పాలస్తీనా ప్రజలు మృత్యువాతపడుతున్నారని, పాలస్తీనా ప్రజలకు అండగా ఇజ్రాయిల్ చర్యలను భారత సమాజం ముక్తకంఠంతో ఖండించాలని సీపీఎం మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య పిలుపునిచ్చారు. జాతీయ వామపక్షాల కమిటీల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రమైన ఎర్రుపాలెం రింగ్‌సెంటర్లో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ చట్టాలు మానవతా పరిస్థితులను పూర్తిగా విస్మరించడంతో ఇజ్రాయిల్ రాజ్య హింస విస్తరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ వివాదంపై స్పష్టమైన ప్రకటన చేసి పాలస్తీనాలో శాంతిని నెలకొల్పేందుకు తన శక్తివంచన లేకుండా కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి కోటేశ్వరరావు, నల్లమోతు హన్మంతరావు, షేక్.నాగుల్‌మీరా, మేకల పుల్లయ్య, నాగులవంచ సత్యనారాయణ, నక్కా పుల్లారావు, షేక్.మబూబ్‌సాహెబ్, నాగులవంచ వెంకటరామయ్య, దూదిగం బసవయ్య పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కమల్‌రాజ్

మధిరరూరల్, అక్టోబరు 7, ప్రభాతవార్త:



మధిరలోని లడకబజార్‌లో ఏర్పాటుచేసిన కనకదుర్గ అమ్మవారి విగ్రహం వద్ద సోమవారం జరిగిన సంబరాల్లో మాజీ జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మలాడారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అరిగె రజిని, అరిగె శ్రీనివాసరావు, మహిళలు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ఘనంగా ఏకాదశి రుద్రాభిషేకం





ఎర్రుపాలెం, అక్టోబరు 7, ప్రభాతవార్త:

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్దిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం 9గంటలకు శివాలయం నందు ఏకాదశి రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. అమ్మవారు మహాలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 11గంటలకు రుద్రహోమం నిర్వహించారు. ఈ హోమం పూజల్లో పలువురు దంపతులు పాల్గొన్నారు. అనంతరం 300మంది భక్తులు స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, ముఖ్య అర్చకులు మురళీమోహన్‌శర్మ, ఆలయ పర్యవేక్షకులు కె.విజయకుమారి పాల్గొన్నారు.

## రూ.2.85లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



మధిరరూరల్, అక్టోబరు 7, ప్రభాతవార్త:

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పంపిణీ చేశారు. పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన మండలంలోని దెందుకూరు, తొర్లపాడు, ఆత్కూరు, మల్లారం, చిలుకూరు, రాయపట్నం, దేశినేనిపాలెం గ్రామాలకు చెందిన తొమ్మిదిమంది బాధితులకు రూ.2.85లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరి వంశీకృష్ణ, షేక్.జహంగీర్, పగిడిపల్లి దేవిడ్, కోట దేవిడ్, మహ్మద్ రహీం, మైలవరపు చక్రీ, కరివేద రాంబాబు, ఆవుల శ్రీను, పూట్ల రాంబాబు, దూదేకుల జానీ పాల్గొన్నారు.

## వెలగని వీది దీపాలు

చిన్నగూడూరు,అక్టోబర్7,ప్రభాతవార్త

మండలకేంద్రంలోని పలు కాలనీలో వీది దీపాలు వెలుగడం లేదు. స్థానిక ముత్యాలమ్మ గుడికి వెళ్లే మార్గం నుండి దాశరథి గ్రంథాలయం వరకు అదేవిధంగా మీసేవ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రధాన వీదులతో పాటు



కొన్ని వీదుల్లో వీది దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయంలో ఎటైనా వెళ్లాలంటే చీకట్లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందని చికట్లో పాములు, తేళ్ల ఎక్కడ కాటు వేస్తాయోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబందిత అధికారులు వీది దీపాలు పెట్టించాలని గ్రామపంచాయతీ అధికారులను కోరుతున్నారు.




# నూతన జీవితం గడపండి

### -చెక్కుల పంపిణీల్లో ఎస్పీ రోహిత్‌రాజ్

చర్ల, ప్రభాతవార్త : మావోయిస్టు ఉద్యమంలో ఉండి ఇటీవల లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులకు ప్రభుత్వం పునరావాసం కల్పించింది. అందులో భాగంగా మడివి సోమా, మడకం లింగా, మడివి భద్రయ్య, కట్టం బొజ్జయ్య, కల్లుభుద్రాలు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వారికి ప్రభుత్వం రూ.12లక్షల 60వేలు నగదును విడుదల చేసింది. అట్టి చెక్కులను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ స్థానిక పోలీసు స్టేషన్‌లో వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ప్రభుత్వం అందించిన సహాయంతో వ్యవసాయం, లేదా చిరువ్యాపారం చేసి నూతన జీవితం గడపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ సాయిమనోహర్, ఎస్పీ సీఐ2 శ్రీనివాస్, సీఐ రాజువర్మ, ఎస్సై నర్సి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో సినీతార అనసూయ సందడి





### - జీవీమాల్‌ను ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం
### - అభిమానులతో సెల్ఫీలు దిగి సందడిచేసిన అనసూయ

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 7 సినీతార అనసూయ సోమవారం మణుగూరులో సందడిచేశారు. మణుగూరులో నూతనంగా ఏర్పాటుచేసిన ప్రముఖ వస్త్రదుకాణం జీవీ మాల్ ప్రారంభోత్సవానికి హాజరైన అనసూయను చూసేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు. అభిమానులు అనసూయతో సెల్ఫీలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మణుగూరులో జీవీమాల్ ప్రారంభోత్సవానికి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జీవీ మాల్ చైర్మన్ ఉమామహేశ్వరరావు ఆహ్వానం మేరకు మణుగూరుకు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జీవీమాల్‌ను రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇక్కడి అవసరాలను గుర్తించి ఈ ప్రాంత ప్రజలను అనుగుణంగా ధరలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా జీవీమాల్‌ను ఏర్పాటుచేయడం సంతోషకరమని, ప్రత్యేకంగా జీవీ మాల్ చైర్మన్ ఉమామహేశ్వరరావుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఛాంబర్‌ఆఫ్‌కామర్స్ అధ్యక్షులు, ఎస్కేటీ గ్రూప్స్ అధినేత దోసపాటి వెంకటేశ్వరరావు, ఛాంబర్‌ఆఫ్‌కామర్స్ కార్యదర్శి దండా రాధాకృష్ణ, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీరాకి నవీన్, మణుగూరు మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య, పోశం సత్యనారాయణ, దుగ్గి సతీష్‌కుమార్, శివసైదులు, జి.కోటేశ్వరరావు, పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# విన్‌ఫీల్డ్ హైస్కూల్‌కు సిబియస్‌ఈ అనుమతులు



ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 7, ప్రభాతవార్త: ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులతో స్టేట్ సిలబస్ విద్యా బోధనకే పరిమితమైన నగరంలోని విన్‌ఫీల్డ్ హైస్కూల్ వచ్చే విద్యా సంవత్సరం నుండి (2025-26) సిబియస్‌ఈలో విద్యాబోధనను విద్యార్థులకు అందింపుటకు సిబియస్‌ఈ బోర్డు,న్యూ ఢిల్లీ వారి నుండి అనుమతి పొందినట్లు పాఠశాల డైరెక్టర్స్ గద్దె పుల్లారావు, మన్నె కిషోర్‌కుమార్, పోలవరపు శ్రీకాంత్‌లు తెలిపారు. ఈ పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. సిబియస్‌ఈ అనుమతులతో జాతీయ స్థాయి విద్యా బోధనను జిల్లా విద్యార్థులకు చేరువ చేస్తున్నట్లు తెలిపారు. ఉన్నత ప్రమాణాలతో, ఆధునిక సాంకేతికతతో పాఠశాల నిర్వహణ చేపడుతున్న విన్ ఫీల్డ్ పాఠశాల అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన అందిస్తూ ఎంతో మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసిందని, సిబియస్‌ఈలో సైతం విద్యార్థులను అత్యున్నతులుగా సంసిద్ధులను చేయనున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలలో అత్యాధునిక ప్రమాణాలతో ఏర్పాట్లు చేసిన కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, గ్రంథాలయం, మాథ్‌లాబ్, విశాలమైన తరగతి గదులు,సువిశాలమైన ఆట స్థలం మొదలైన వాటన్నింటిని పరిశీలించి సంతృప్తి చెంది బోర్డు అనుమతిఇచ్చినట్లు వివరించారు. సిబియస్‌ఈ, న్యూఢిల్లీ వారు విన్‌ఫీల్డ్ హైస్కూల్‌కు ప్రీ-ప్రైమరీ నుండి ఎస్ఎస్‌సి వరకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 8న ఉచిత చేప పిల్లలు పంపిణీ కార్యక్రమం ప్రారంభం

### జిల్లా మత్స్యశాఖ అధికారి రాజ నర్సయ్య



ఖమ్మం, అక్టోబర్ 7, ప్రభాతవార్త: నేడు ఉదయం 9గంటలకు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి రాజ నర్సయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్‌లో రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా వందశాతం రాయితీపై ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మత్స్యకారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా మత్స్యశాఖ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఖమ్మం ఎక్సైజ్ పోలీసుల బతుకమ్మ వేడుకలు

### సే నో డ్రగ్స్ ప్లకార్డులతో వినూత్న బతుకమ్మలు

ఖమ్మం, అక్టోబర్ 7, ప్రభాతవార్త:



బతుకమ్మ ఆడడం అందరూ మహిళలు చేస్తారు. బతుకమ్మ పండుగ అంటే తొమ్మిది రోజులపాటు మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి, ఆటలు ఆడి పాటలు పాడుతారు. కానీ ఖమ్మంలో ఎక్సైజ్ మహిళా పోలీసులు వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడారు. అందరిలాగానే బతుకమ్మను ఎక్సైజ్ మహిళా పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడుతూ ప్రజలకు పలు సందేశాలను అందిస్తూ బతుకమ్మను ఆడడం కొసమెరుపు. సే నోడ్రగ్స్ అంటూ పూలతో కూడా 1098, డయల్ నెంబర్‌కు 24/7 పూలతో డెకరేట్ చేసి బతుకమ్మ ఆడడం కోస మెరుపు. ఈ బతుకమ్మ ఆటలో మహిళా కానిస్టేబుల్స్, మహిళా ఎక్సైజ్ సిబ్బంది వినోద్‌నగర్, రీతిలో బతుకమ్మ ఆడడం పట్ల డిప్యూటీ కమీషనర్ జనార్దన్‌రెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ గణేష్‌లు అభినందించారు.



## 51వ డివిజన్‌లో అన్నదానం

ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 7, ప్రభాతవార్త: నగరంలో 51వ డివిజన్‌లో దేవి నవరాత్రోత్సవాల సందర్భంగా లింగ నరేంద్ర దంపతుల ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ కార్పొరేటర్ రామారావు పాల్గొని మహిళలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ రూపాలలో దర్శనమిస్తున్న అమ్మవారి కృపాకటాక్షములు ప్రజలందరిపై ఉండాలని ఆ దిశగా అమ్మవారిని వేడుకొని అన్నవితరణ నాకు కలిగినందుకు చాలా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగం నరేందర్ దంపతులు మేకల భార్గవ్, జక్కుల నాగేంద్రబాబు, రాహుల్ ముత్తేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు వీరనారీమణుల బహుజన బతుకమ్మ సంబురాలు

ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 7, ప్రభాతవార్త: తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయం అస్తిత్వానికి ప్రతీక అయినటువంటి బతుకమ్మ ఉత్సవాలు వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఖమ్మంనగరంలోని బికే బజారులో బహుజన బతుకమ్మ సంబురాలను ఈనెల 9న బుధవారం రోజున మధ్యాహ్నం మూడు గంటలకు సమితి కార్యాలయం ఎదుట ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆ సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి,జిల్లా గౌరవ అధ్యక్షురాలు షేక్ నజీమా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం దసరా ముంగిట నిర్వహించే ఈ బతుకమ్మ సంబరాలు ప్రత్యేకంగా తెలంగాణ మహిళలకే సొంతమని, మహిళల హక్కుల సాధనకు, సాధికారతకు తమ జీవితాన్ని అంకితం చేసిన వీరనారీమణులను స్మరిస్తూ బహుజన బతుకమ్మ సంబురాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బతుకమ్మ ఉత్సవాలలో నగరంలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని, బహుజన బతుకమ్మ సంబరాలను మిన్నంటేలా చేసేందుకు మహిళలు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ రోజు మధ్యాహ్నం 3గంటల నుండి ప్రారంభం కానునందని ప్రతి ఒక్క మహిళ ఈ కార్యక్రమానికి ఆహ్వానితురాలేనని పేర్కొన్నారు.

## యువత క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ

ఖమ్మం అర్బన్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:



ప్రస్తుత పరిస్థితుల్లో యువత సన్మార్గంలో నడవాలని ముఖ్యంగా క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకొని ఆరోగ్యంగా జీవించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ తెలిపారు. ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ గ్రౌండ్‌లో సంతోష్ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీలో భాగంగా ఈరోజు మ్యాచ్‌కు వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించిన సంతోష్ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ బలుసు మురళీకృష్ణను వారు అభినందించారు. ముందుముందు కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వారు అభిప్రాయపడ్డారు. క్రికెట్ టోర్నీకి విశేష స్పందన రావడం సంతోషదాయకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ బలుసు మురళీకృష్ణ, ఆర్గనైజింగ్ కమిటీ కోమటిల్లి సాయి కృష్ణ చైతన్య, కొనపర్తి గోపి, ఆలేటి వెంకటేష్, కొమ్ము మహేష్, కె.సాయి, భరత్ చౌదరి, అభి, నాని, హనీష్, పి.సాయి,సాయిచంద, నాయకులు కన్నం రమేష్,రాంబాబు, షరీఫ్ షేక్ తదితరులు పాల్గొన్నారు.

# బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

**ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ నీరజ**



**ఖమ్మం, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** నగరంలోని 28వ డివిజన్ ప్రకాష్‌నగర్ శ్రీ కనకదుర్గ ఉత్సవ కమిటీ మూడవ వార్షికోత్సవం సందర్భంగా బాలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలు ఆధ్వర్యంలో సోమవారం వెయ్యిమందికి మహాన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, డివిజన్ కార్పొరేటర్ గజ్జల లక్ష్మివెంకన్న, మహా అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ నీరజ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం పట్ల ట్రస్ట్ చైర్మన్ బాలును ఆమె అభినందించారు. తనకు ఉన్న కొద్దిపాటి సంపాదనతో నిరుపేదలకు సేవా కార్యక్రమాలు చేపట్టడం గర్వకారణం అన్నారు. ప్రజాసేవ చేయాలన్న సంకల్పం మహత్తరమైనదన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కుక్కల ప్రవళిక, పత్తికొండ శ్రీను, సుంకేసుల రామలక్ష్మమ్మ, సిహెచ్ పెద్దులు, అలేఖ్య, కాశమ్మ, ప్రమీల, జి.నాగలక్ష్మి, చెరుకుపల్లి శ్రీను, సుంకసుల సింధు, వడ్లమూడి రాజేష్, మనోజ్, సిహెచ్.సాయి, ఏపూరి తరుణ్, మాదాసీ పవన్, అఖిల్, గుద్దేటి, మణికంఠ, రేణుక పాల్గొన్నారు.



ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి

**మున్సిపల్ సంబంధిత అధికారులకు కమిషనర్ ఆదేశం**

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** నగరంలో మున్సిపల్ కమీషనర్ నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రజావాణిలో వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని మున్సిపల్ సంబంధిత అధికారులకు కమీషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశించారు. మున్సిపల్ అధికారులు తప్పనిసరిగా ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని ఎవరైతే ప్రజావాణి కార్యక్రమంకి హాజరుకాలేదో వారికి షోకాజ్ ఇవ్వాలని తెలిపారు. వచ్చే ప్రజావాణిలో వచ్చిన వినతులను అక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతే ప్రజావాణి కార్యక్రమం రోజున ప్రతి సెక్షన్ నుంచి ఒకళ్ళు తప్పనిసరిగా ఉండాలన్నారు.

ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్. పెన్షన్ ఐదు కౌంటర్లు బర్త్ మరియు డెత్‌కు సంబంధించిన కౌంటర్లు ఏర్పాటు చేశారు. కౌంటర్‌కి ఒక సిస్టం అపరేటర్ ఉండి వచ్చిన వారి సమస్య ఏంటో తెలుసుకోవాలని కమీషనర్ సూచించారు.



# 8వ డివిజన్‌లో మహా అన్నదానం

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** నగరంలో 8వ డివిజన్‌లో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్ పాల్గొని అన్నవితరణ చేశారు. అన్నదాన కార్యక్రమానికి ఖమ్మం నగర బిఆర్‌ఎస్ యూత్ అధ్యక్షులు దేవభక్తిని కిషోర్ సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర బిఆర్‌ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు సురేష్, బిసి విభాగం నాయకులు వీరేందర్ గౌడ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మా భూమి మాకు ఇప్పించండి

**తప్పుడు మార్గంలో పట్టా చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి**

**విలేకరుల సమావేశంలో బాధితులు గుగులోతు సోమ్లా, హరినాథ్‌బాబు ఆవేదన**




**ఖమ్మం, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** మా భూమి మాకు ఇప్పించి తమకు న్యాయం చేయాలని గుగులోతు సోమ్లా, గుగులోత్ హరినాథ్‌బాబు అధికారులను వేడుకున్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలం గోరీలపాడు తండా పెరిక సింగారం రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 86లో 9కుంటల భూమి ఉందని, ఈ భూమి 1984 సంవత్సరం నుండి తమ ఆధీనంలోనే ఉందని దీన్ని సాగు చేసుకుంటున్నామని తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో సాదాబైనామాతో బానోతు హము కుమారుడు బానోతు వెంకన్న తహశీల్దార్ కార్యాలయంలో సర్వేయర్ పక్కన వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడని ఇట్టి భూమిని ఆక్రమించుకొని తన తండ్రి పేరుతో పట్టా చేయించాడని ఆరోపించారు. గ్రామ పెద్దలు ఇరువురిని గ్రామ పెద్దలు పిలిపించి విచారించగా సదరు భూమి గుగులోతు సోమ్లాదిగా తేలిందన్నారు. పెద్ద మనుషుల సమక్షంలోని ఒప్పందం చేసుకున్నారని 2023 ఏప్రిల్ 9న పెద్దల సమక్షంలో ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. బానోతు హము అతని కుమారుడు బానోతు వెంకన్న తమ కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నాడని, తమకు న్యాయం చేయాలని కోరారు. తహశీల్దార్ కార్యాలయంలో సర్వేయర్ పక్కన వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న బానోతు వెంకన్న తన పలుకుబడిని ఉపయోగించి తన తండ్రి పేరుతో పట్టా చేయించుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్ తెచ్చుకున్నాడని గత 40 సంవత్సరాలకు సాగులో ఉన్నామని తెలిపారు. తప్పుడు మార్గంలో పట్టా చేయించుకున్న బానోతు హాము అతని కుమారుడు వెంకన్నపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్ గుగులోత్ బాబు నాయక్, గుగులోత్ సాక్క, సునీత తదితరులు పాల్గొన్నారు.

# రుద్ర ఆటోమోటీవ్స్ పవర్టిక్ ట్రాక్టర్ షోరూమ్ ప్రారంభించిన మేయర్

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:**



నగరంలో 13వ డివిజన్ గోపాలపురం శ్రీశ్రీ సర్కిల్ దగ్గర, రుద్ర ఆటోమోటివ్స్ పవర్టిక్ ట్రాక్టర్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పైడిపల్లి సత్యనారాయణ, పోట్ల వీరేందర్, శ్రీ జితేంద్ర గుప్త, సేల్స్, ఛీఫ్ శ్రీ ఉదయ్ భాస్కర్, కూచిబోట్ల, రీజినల్ బిజినెస్ మేనేజర్, షోరూం యాజమాన్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గాజాపై ఇజ్రాయిల్ మారణకాండ ఆపాలి

**రాంక్యతండాలో సిపిఐఎంల్ నిరసన**



**రఘునాథపాలె, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** వామపక్ష పార్టీలు సిపిఐఎంఎల్ ఇచ్చిన పిలుపు మేరకు రఘునాథపాలెం మండలం రాంక్యాతండా గ్రామంలో సోమవారం నాడు సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ డివజన్ నాయకుడు దరావత్ లక్ష్మణ్ మాట్లాడుతూ సామ్రాజ్యవాద అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణ పూరిత యుద్ధదాడులతో పాలస్తీనా అతలాకుతలం అవుతుందని ఉద్దేశ్యపూర్వకంగానే పాఠశాలలు, ఆస్పత్రులను మసీదులను లక్ష్యంగా ఇజ్రాయిల్ దాడులకు పాల్పడింది అన్నారు. అత్యంత ఘోరమైన యుద్ధంలో దాదాపు 50వేల మంద ప్రజలు మరణించారని వీరిలో ఎక్కువ మంది మహిళలు, పిల్లలే సమిదలయ్యారన్నారు. గాజాలో కాల్పులను విరమించి అంతర్జాతీయ చట్టాలకు ఇజ్రాయిల్ నిబద్ధమవ్వాలని పిలుపునిస్తూ ఐక్యరాజ్యసమితి సభ ఆమోదించిన తీర్మానాలకు భారత్ మద్దతు ఇవ్వలేదు. ఇజ్రాయిల్ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడేందుకే భారతీయ వలస కార్మికులను ఆ మూడు దేశానికి పంపడం, బిజేపి పాలిత ప్రాంత రాష్ట్రాలు ఏఈ వలసలను ప్రోత్సహిస్తుందన్నారు. పాలస్తీనాకు సంఘీభావంగా నిలబడదాం అమెరికా సామ్రాజ్యవాదం అండదండలతో యుద్ధోన్మాదానికి పాల్పడుతున్న ఇజ్రాయిల్‌ను వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ నాయకులు పాపారావు, పివైఎల్ జిల్లా అధ్యక్షుడు జాటోత్ ప్రేమ్‌సింగ్, నాయకులు ఇస్లావత్ రమేష్, కేళోత్ వెంకన్న, భూక్య రవి తదితరులు పాల్గొన్నారు.




# దసరాకు ఊర్లకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలి

**- ప్రజలు పోలీసులకు సహకరిస్తే చోరీల నియంత్రణ**
**- అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై పోలీసులకు సమాచారమివ్వాలి**
**- మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 7 :*

మణుగూరు సబ్‌డివిజన్‌లోని మణుగూరు, పినపాక, అశ్వాపురం, కరకగూడెం మండలాల ప్రజలు దసరా పండుగ సెలవులకు ఊర్లకు వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి అన్నారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. దసరా పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు తగు జాగ్రత్తలు తీసుకునేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. ఇంట్లో బంగారం, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని, లేదా విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలన్నారు. ఇంటిపక్కవారికి పరిసరాలు గమనించమని చెప్పి వెళ్లాలని అన్నారు. ప్రజలు తమ ప్రాంతాల్లో గస్తీ ఏర్పాటుకు సహకరించడంతో పాటు తమ



పరిధిలోని పోలీస్‌స్టేషన్ అధికారి ఫోన్ నెంబర్, ఇతర అధికారుల నెంబర్లు అందుబాటులో ఉంచుకో వాలన్నారు. అనుమానాస్పదంగా తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై వెంటనే డయల్ 100కు గానీ, సంబంధిత పోలీసు అధికారులకు గానీ తెలియజేయాలన్నారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తే చోరీలను నియంత్రించవచ్చని అన్నారు. సంతోషకరమైన దసరా పండుగను ముందస్తు జాగ్రత్తలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని ఆయన తెలిపారు.

## మణుగూరు లారీఓనర్స్ నూతనకమిటీ ఏర్పాటు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 7 :*



మణుగూరు లారీఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా పెంట్యాల దశరథం, అధ్యక్షులుగా మల్లేటి బాలసత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా మేరెడ్డి సురేందర్‌రెడ్డి, వైస్‌ప్రెసిడెంట్‌లుగా నాగేశ్వరరావు, ఎఆర్‌కే రాము, సహాయ కార్యదర్శులుగా అడపా స్వామి, కె.వెంకటసోములు, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా జె.వెంకన్నబాబు, డి.భాస్కర్, కోశాధికారిగా పిన్నపురెడ్డి జయ్‌పాల్‌రెడ్డిలతో పాటు 12మంది కమిటీ, ఆడిట్‌కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. తొలుత ఎమ్మెల్యే పాయం లారీ యూనియన్ కార్యాలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే పాయంను సన్మానించారు. మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, లారీ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్(ఈఅండ్ఎం) సత్యనారాయణరావు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 7 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సింగరేణి సంస్థ డైరెక్టర్(ఈఅండ్ఎం) డి.సత్యనారాయణరావు సోమవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఏరియా వర్క్‌షాప్, పీకేఓసీ-2, పీకేఓసీ-4, మణుగూరు ఓసీ గనులను సందర్శించి వ్యూపాయింట్‌ల ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏరియా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని బొగ్గు ఉత్పత్తికి నిర్ధిష్టమైన ప్రణాళికలు రూపొందించాలన్నారు. పనిప్రదేశాల్లో రక్షణకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని, ఏరియా బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 126.5లక్షల టన్నులను సమిష్టి కృషితో సాధించాలన్నారు. ఓబీ వెలికితీతకు అధికప్రాధాన్యతనివ్వాలన్నారు. కొండాపురం భూగర్భగనిలో మ్యాన్‌రైడింగ్ పనులను త్వరగా పూర్తిచేసి ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, పీకేఓసీ పీవో లక్ష్మిపతిగౌడ్, ప్రాజెక్టు మేనేజర్ రాంబాబు, ఇంజనీరు వీరభద్రుడు, డీజీఎం(కేపీహెచ్‌పీ) మదన్‌నాయక్, ఓసీ-4 మేనేజర్ రమణారావు, మణుగూరుఓసీ మేనేజర్ రాజేశ్వరరావు, డీజీఎం (ఎస్ఎంఎస్‌ప్లాంట్) నరసింహస్వామి, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, ఎస్ఈ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

*పినపాక, అక్టోబర్ 07, ప్రభాతవార్త*



ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులో భాగంగా స్థానిక రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చనే తీర్పుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం పట్ల ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈనెల 9న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని నాయకులు కోరారు. ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి జిల్లా ప్రచార కార్యదర్శి వల్లెపోగు వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ ఈనెల 9న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని కోరారు. సోమవారం ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్డులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు ఒకటిన భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ అంశంపై తీర్పు ఇవ్వడం జరిగిందని, ఎస్సీ వర్గీకరణ న్యాయ బద్దమైందేనని, రాష్ట్రాలు ఎస్సి ఉప వర్గీకకరణ చేసుకోవచ్చని ఆ అధికారం రాష్ట్రాలకు ఉన్నదని తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. తీర్పు వెలువడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, తక్షణమే వర్గీకరణ చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. ప్రస్తుతం డిఎస్‌సి ఉపాధ్యాయ ఉద్యోగాలకు వర్గీకరణ అనుసంధాన చేస్తామని చెప్పిమరి అలా చేయకుండానే డిఎస్‌సి ఫలితాలు విడుదల చేయడంపై మాదిగలకు మాదిగ ఉప కులాలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఈ విషయంపై మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రతిఘటిస్తూ అక్టోబర్ 9న కలెక్టరేట్‌లకు మోమెరాండం ఇవ్వడం జరుగుతుందన్నారు. మాదిగలు, మాదిగ ఉప కులాలు, మేధావులు, ఉద్యోగస్తులు, విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎమ్మాఆర్‌పిఎస్ ఎంఎస్‌పి జిల్లా ప్రచార కార్యదర్శి వల్లెపోగు వెంకటేశ్వర్లు మాదిగ, ఇసంపల్లి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## దసరా, బతుకమ్మ సంబరాల ఏర్పాట్లు పూర్తిచేయాలి

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 7 :*



మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియంలో దసరా, బతుకమ్మ సంబరాల వేడుకలకు ఏర్పాట్లు త్వరగా పూర్తిచేయాలని ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన సోమవారం భద్రాద్రి స్టేడియంలో ఏరియా అధికారులతో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 10న బతుకమ్మ సంబరాలు, ఫ్యామిలీడే వేడుకలు నిర్వహించడం జరుగుతుందని, 12న దసరా వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఏరియా అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలన్నారు. అధికసంఖ్యలో సింగరేణీయులతో పాటు పరిసరప్రాంతాల ప్రజలు బతుకమ్మ సంబరాలు, దసరా వేడుకలకు తరలివస్తారని ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) వెంకటేశ్వర్లు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జె.శ్రీనివాస్, పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, రామేశ్వరరావు, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

*కరకగూడెం,ప్రభాతవార్త:*

కరకగూడెం మండలంలోని రాళ్లవాగు పెద్దమ్మ తల్లి దేవస్థానం ఆలయ కమిటీ ఆద్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతన్నాయి. దుర్గాదేవి వివిధ అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకుంటున్నారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించాలి

**6 గ్యారెంటీలు అమలయ్యేంత వరకు పోరాటం ఆగదు**
**వలస ఆదివాసీ గ్రామాల్లో రోడ్లు,విద్యుత్ సౌకర్యం కల్పించాలి**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



రేషన్ కార్డులు, హెల్త్ కార్డులతో పాటు ఇతర సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వం చేపట్టిన సర్వే పారదర్శకంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిచేలాగా కృషి చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న అన్నారు. సోమవారం మండలంలోని అశ్వాపురంపాడు శాఖ మహాసభలో ముఖ్యఅతిధిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడారు. గతంలో ప్రజాపాలనలో అనేక మంది ప్రజలు దరఖాస్తులు చేసుకుంటే కొంత మందికే గ్యాస్ రాయితీ, ఉచిత విద్యుత్ పథకాలు అమలవుతున్నాయని ఆరోపించారు. మరోసారి డిజిటల్ సర్వే పేరుతో ప్రజలను గందరగోళానికి గురి చేయకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేల అధికారులు చర్యలు చేపట్టలని కోరారు. 6 గ్యారెంటీల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ యాడాది కావస్తున్నా పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంభదించిన విధివిధానాలను కూడా రూపొందించక పోవడం దుర్మాగమని విమర్శించారు. గతంలో కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల బిల్లును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట వ్యాప్తంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారులకు ఇవ్వక పోవడంతో అవి శిధిలావస్తకు చేరుకున్నాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని వెంటనే ప్రారంభించి అర్హులకు కేటాయించాలన్నారు. ఆదివాసీ గ్రామాల్లో మౌలిక వసతులు రోడ్లు, విద్యుత్ సదుపాయాలు కల్పించాలన్నారు. లేని పక్షంలో సీపీఎం ఆద్వర్యంలో ప్రజలతో కలిసి పోరాటం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొమరం కాంతారావు, చర్ప సత్యం, ఉంగయ్య, కొవ్వాసి వెంకటేష్, ㄱంగయ్య, అడమయ్య తధితరులు పాల్గొన్నారు.

# ఓసి విస్తరణ గనులు సింగరేణికి అప్పగించాలి..

**విశ్రాంత కార్మికులకు క్వార్టర్లు ఇవ్వాలి.. భవిష్యత్ తరాల కోసం ఖర్చు తగ్గించాలి.. లాభాల బోనస్ చెక్కుల పంపిణిలో ఎమ్మెల్యే కోరం**



ఇల్లెందు, అక్టోబర్ 7, (ప్రభాతవార్త):
ఇల్లెందు సింగరేణి ఏరియాలోని జెకె-5, కోయగూడెం పిట్-3 విస్తరణ గనులను సింగరేణికి అప్పగించాలని, తద్వారా సంస్థ ఆధ్వర్యంలోనే నడపాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో సింగరేణి కార్మికులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, సింగరేణి సిఎండి, అధికారులు సోమవారం లాభాల బోనస్ చెక్కులను కార్మికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్లను విశ్రాంత కార్మికులకు రాయితీపై ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. సింగరేణి సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరంలో సాధించిన రూ.2,412 కోట్లలో 33శాతం బోనస్ డబ్బులు 796కోట్లను కార్మికులకు పంచడం ఆనందంగా ఉందన్నారు. దీంతో ప్రతి కార్మికునికి రూ.1.90లక్ష బోనస్ వస్తుందని అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా అవుట్ సోర్సింగ్ కార్మికులకు రూ.5వేలు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. సంస్థ ఆర్జించిన లాభాల్లో వారి వాటా కూడాఉందని గ్రహించిన ప్రభుత్వం సంస్థలో గుర్తింపు ఇచ్చినందుకు ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణిని బతికించుకునేందుకు ఖర్చులను తగ్గించి ఉత్పత్తిని పెంచి భవిష్యత్ తరాలకు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం కోరుకుంటున్నదని గుర్తుచేశారు. అందుకు కార్మిక లోకం ఆ దిశగా కృషి చేయాలని కోరారు. నాటి దేశ ప్రధాని జవహర్‌లాల్ తీసుకొచ్చిన మిశ్రమ, ర్థిక విధానాల ద్వారా కోల్ ఇండస్ట్రీ బతికిందని, అందువల్లనే కార్మిక వర్గం ఇప్పటికీ మనుగడ సాగిస్తున్న విషయం గుర్తించాలన్నారు. 130ఏండ్లకు పైగా చరిత్ర ఉన్న సింగరేణి సంస్థను బతికించుకుని భవిష్యత్ తరాలకు ఆ ఫలాలను అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే బొగ్గు వినియోగం తగ్గించాలని, కార్బన్ రహిత సమాజంగా మార్చాలని ప్రపంచం ఆలోచిస్తున్న విషయాన్ని మరవిపోవద్దని ప్రభుత్వం కోరుతున్నదన్నారు. ఇప్పటికే ఉన్న బొగ్గు బావులు మూతపడుతున్నాయన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగునంగా సంస్థ ఇతర ఆదాయ మార్గాలను అన్వేషించాలని సంస్థకు ప్రభుత్వం పలు సూచనలు చేస్తున్నదన్నారు. గతంలో ఎలాగైతే కార్మికులకు ఉద్యోగాలు వచ్చాయో మిగతా తరాలకు కూడా ఉద్యోగాలు రావాలని ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగానే యువతను సుశిక్షితులుగా తయారు చేసేందుకు సింగరేణి ప్రాంతాలతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో సుమారు 25 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రభుత్వం త్వరలోనే ఏర్పాటు చేయనుందన్నారు. దీంతో పాటు కార్మికులకు అందుబాటులో ఉండే విధంగా కార్పోరేట్ ఆసుపత్రుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నదన్నారు. దసరా పండుగకు ఒకరోజు ముందు గనుల వద్ద విందు ఏర్పాటు చేసి కార్మికులతోపాటు అన్ని వర్గాలను ఆహ్వానించి సంస్థ లాభ, నష్టాలపై వాస్తవిక చర్చ జరపాలని కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి అధికారులను ఆదేశించిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్న ప్రభుత్వం ముఖ్యంగా సింగరేణి సంస్థ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించడం శుభసూచికమని, అందుకు ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని ఆయన కోరారు.

# డిఎస్సి అభ్యర్థుల నియామక పత్రాల పంపిణీకి ఏర్పాట్లు చేయాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



మహబూబాబాద్,అక్టోబర్7,(ప్రభాతవార్త):
హైదరాబాద్‌లోని ఎల్.బి స్టేడియంలో ఈ నెల 9న డిఎస్సి అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ డిఎస్సి నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన 376మంది నూతన ఉపాధ్యాయులకు ఈ నెల 9న నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. అందుకు అభ్యర్థులు ఒకరోజు ముందుగా జిల్లా కేంద్రానికి వచ్చే విధంగా చూడాలని అవసరమైన వసతి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వారిని తరలించేందుకు 8బస్సులను ఏర్పాటు చేశామని ప్రతి బస్సులో ఒక పోలీస్, రెవెన్యూ, మెడికల్ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పి చెన్నయ్య, జెడ్పీసీఈవో నర్మద, డిపిఒ హరిప్రసాద్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సైద, డియంహెచ్‌వో మురళిధర్, డిఈవో రాజేశ్వర్‌రావు, తహశీల్దార్ భగవాన్‌రెడ్డి, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నూకల నరేష్‌రెడ్డి ఎందరికో ఆదర్శం



మరిపెడ,అక్టోబర్7,(ప్రభాతవార్త):
నూకల నరేష్‌రెడ్డి ఎందరికో ఆదర్శమని ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ ఆర్గనైజర్ రేసు సత్తిరెడ్డి అన్నారు. ఇటీవల నరేష్‌రెడ్డి అకాల మరణం చెందగా సోమవారం ఉత్సవ కమిటీ సభ్యులు వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నరేష్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎలాంటి పదవులు ఆశించకుండా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేసిన మహానుభావుడు నరేష్‌రెడ్డి అని కొనియాడారు. అనంతరం మున్సిపాలిటి కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో చండిదేవి అవతారంలో ఉన్న దుర్గాదేవి ప్రత్యేక పూజలో పాల్గొని మొక్కులు చెల్లించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దుర్గామాత వద్ద అన్నదాన కార్యక్రమం

చిన్నగూడూరు,అక్టోబర్7,(ప్రభాతవార్త
స్థానిక రైస్‌మిల్ వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత విగ్రహం ప్రతిష్టించి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. సోమవారం దుర్గామాత మండపం వద్ద ఈశ్వరరావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు, భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నవీన్, శివయ్య, రవి, నవీన్ పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## 33 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు



ఇల్లెందు, అక్టోబర్ 7, (ప్రభాతవార్త):
పట్టణంలోని గోవింద్ సెంటర్ వద్ద సోమవారం పోలీసులు ముమ్మర తనిఖీలు చేసి నిబంధనలు పాటించని 33 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి చంద్రబాను వాహనదారులతో మాట్లాడారు. మత్తు పదార్థాలు, కొత్త చట్టాలు, ట్రాఫిక్ నిబంధనలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానా విధించారు. నెంబర్ ప్లేట్ వాహనదారులు వాటిని సిద్ధం చేసుకొని వస్తేనే వాహనాలను ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సైలు నాగుల్‌మీరా, సూర్యం, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## బ్రహ్మంగారి వీధిలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



టేకులపలి, (ప్రభాతవార్త, అక్టోబర్ 07:
టేకులపల్లి మండల కేంద్రంలోని బ్రహ్మంగారి వీధిలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో సోమవారం అలంకరించారు. ఈ సందర్భంగా ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలను చేశారు. నేడు దేవి శరన్నవరాత్రులో సందర్భంగా 6వరోజు కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవి నవరాత్రి కమిటీ నిర్వహకులు తెలిపారు. భక్తులు అత్యధికంగా పాల్గొనగలరని కోరారు. బ్రహ్మంగారి వీధి దేవి నవరాత్రుల కమిటిని వారు రావూరి సతీష్, మణికంఠ, గోకుల్(టీంకు), అనుదీప్, బ్రహ్మచారి, సునిల్, సంపత్, అనిల్, సాయి, ఇస్లావత్ రెడ్యానాయక్, గుడిపూడి కృష్ణర్జునరావు పాల్గొన్నారు.



# కొండ సురేఖవి చౌకబారు మాటలు

**-ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్**

కురవి,అక్టోబర్7,(ప్రభాతవార్త):



కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రి కొండ సురేఖవి చౌకబారు మాటలు అని ఆమె సంస్కారాన్ని తెలియజేస్తాయని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అయిపోతున్నా మహిళలకు చీరలు ఏవి అని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భాష మూలంగా ముఖ్యమంత్రి పదవి గౌరవం తగ్గుతుందన్నారు. మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు గత పది నెలల్లో పదిపైసల పని కూడా చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం మీతో కలిసి మేము కూడా ముఖ్యమంత్రి వద్దకు వస్తామని అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ అంగోతు బిందు, బిఆర్ఎస్ నాయకులు నరహరిగౌడ్, సూరయ్య, హర్జున్ చవాన్, నూతక్కి నర్సింహరావు, పద్మ, నెహ్రూనాయక్, శ్రీనునాయక్, భద్రు, కిషన్, వినోద్, వీరన్న, కల్లెపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం ఎంపిడివోగా విజయలక్ష్మి

బయ్యారం,అక్టోబర్7,(ప్రభాతవార్త):



ఎంపిడివోగా జి.విజయలక్ష్మి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో సార్వత్రిక ఎన్నికల ముందు ఎంపిడివోగా విధులు నిర్వహించిన శ్రీనివాసులు ఆగస్టుమాసంలో అనారోగ్యంతో మృతిచెందారు. సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న దైవాదీనంను ఇంచార్జ్ ఎంపిడివోగా నియమించారు. కురవి ఎంపిడివోగా విధులు నిర్వహించిన విజయలక్ష్మి బదిలీపై బయ్యారం మండలానికి వచ్చారు.

# మహిళలందరికి బతుకమ్మ చీరలు పంపిణి చేయాలి

గార్ల, అక్టోబర్7 (ప్రభాతవార్త):



డ్వాక్రా గ్రూపులతో సంబంధం లేకుండా మహిళలందరికి బతుకమ్మ చీరలు పంపిణి చేయాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు, మాజీ వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రూపులలో ఉన్న మహిలకు మాత్రమేబతుకమ్మ చీరలు పంపిణి చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరియైనది కాదని, మహిళలను చిన్నచూపు చూడటం భావ్యంకాదన్నారు. బతుకమ్మ పండుగ వస్తుందంటే మహిళలకు చీరలు గుర్తుకు వస్తాయని, బతుకమ్మ పండుగ సందర్భంగా అందిస్తున్న చీరలలో నాణ్యత లేదని, అందించే నాసిరకమైన చీరలు గ్రూపు మహిళలకు మాత్రమే ఇవ్వడం బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలందరికి అవమానమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొని గ్రూపు సభ్యుల మహిళలతో సంబంధం లేకుండా అందరికి చీరలు పంపిణి చేయాలని డిమాండ్ చేశారు.

# మాలల ముత్యాలమ్మ తల్లి దేవాలయానికి భూమిపూజ

నెల్లికుదురు,అక్టోబర్ 7, (ప్రభాతవార్త)

మాలల ముత్యాలమ్మ తల్లి దేవాలయానికి మండల కేంద్రంలో భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించగా,ఈ కార్యక్రమానికి జాతీయ మాలమహానాడు రాష్ట్ర అద్యక్షులు పిల్లి సుధాకర్,మాలమహానాడు జాతీయ కార్యదర్శి అశోద బాస్కర్,పుర ప్రముఖులు,మాలల సహోదరులతో కలిసి భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి,స్థానిక నాయకులు పులి రామచంద్రు,ఆదిరెడ్డి,ఐక్కిరెడ్డి,గార ఉపేందర్,వరిపెల్లి ఉప్పలయ్య, కందగట్ల వెంకటేష్,రత్నపురం యాకయ్య,కారెం ప్రశాంత్,మయ్య వెంకన్న,బొట్టుమంచి బిక్షపతితోపాటు పలువురు పాల్గొన్నారు.

# నాచారం సిపిఎం గ్రామశాఖ సభ



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 07 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని నాచారం, ఆసన్నగూడెం గ్రామాలలో సిపిఎంపార్టీ గ్రామశాఖ మహసభ జరిగింది. కొండారు యల్లమంద అధ్యక్షతన జరిగిన ఈ సభలో పార్టీ జెండాను యంగ్రాతి అప్పారావు ఎగురవేశారు. అనంతరం నాయకులు మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డ లక్ష్మినారాయణలు మాట్లాడుతూ కామ్రేడ్,అమరజీవి సీతారం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలన్నారు. అనంతరం నాచారం ఆసన్నగూడెం నూతన కార్యదర్శిగా ఆబోతు చెన్నకేశవులులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి రామ్‌మోహన్‌రావు, బేతిని కుటుంబరావు, సత్యనారాయణ, పిల్లా నాయుడు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# దర్గయ్య ఆశయ సాధనకోసం కార్యకర్తలు పోరాటాలు చేయాలి

**-సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు గొల్లపల్లి నాగయ్య**

కురవి,అక్టోబర్7,(ప్రభాతవార్త):

పిట్టల దర్గయ్య ఆశయ సాధన కోసం కార్యకర్తలు ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు జి.నాగయ్య పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని బలపాలలో ఏర్పాటు చేసిన పిట్టల దర్గయ్య సంస్మరణ సభలో వారు మాట్లాడుతూ పిట్టల దర్గయ్య కమ్యూనిస్టుగా పేద ప్రజల సమస్యలను తీసుకొని గ్రామంలో అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. గ్రామంలో అందరిని కలుపుకొని నిజాయితీగా గ్రామాభివృద్ధికి కృషిచేశారని తెలిపారు. నేటి ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వెనుకబడ్డారన్నారు. కేంద్రంలోని బిజెపి పేదలను మరిచి కార్పోరేట్లకు దాసోహం తెలియజేస్తుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పెద్దఎత్తున పోరాడాలని కోరారు. జి.రాములు, సాధుల శ్రీనివాస్, ఆకుల రాజు, శెట్టి వెంకన్న, అలువాల వీరయ్య, మల్లేడి కోటయ్య, సైదులు, అశోక్, శ్రీనివాస్, వీరన్న, సుధాకర్, మల్సూర్, కృష్ణయ్య, వెంకన్న, మల్లయ్య, కిషన్, వెంకన్న, శ్రీనివాస్, సత్యం, వివిధ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు వ్యాయామానికి ప్రాధాన్యం ఇవ్వాలి



తొర్రూరు,అక్టోబర్ 07,(ప్రభాతవార్త

ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ వ్యాయామానికి ప్రాధాన్యం ఇవ్వాలని వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు వింజమూరి సుధాకర్ అన్నారు.వాకర్స్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం సోమవారం డివిజన్ కేంద్రంలోని యతి రాజారావు పార్కులో నిర్వహించారు.అసోసియేషన్ ప్రతినిధులు కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ వ్యాయామం అనేది ఒత్తిడిని ఎదుర్కోవడానికి,మానసిక శ్రేయస్సును మెరుగుపరచడానికి సులభమైన,మార్గమన్నారు.నడక అన్ని వయస్సుల వారికి ఫిట్‌నెస్ స్థాయిలను పెంచే వ్యాయామం,పెద్దగా ఖర్చు చేయాల్సిన అవసరంగాని,శ్రమగానీ లేకుండా అందరికీ అందుబాటులో ఉంటుందన్నారు.నడక వల్ల రక్తప్రసరణ పెరిగి శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందన్నారు.నడక రక్తపోటును అదుపులో ఉంచుతుందని,రోజూ వాకింగ్ చేయడం ద్వారా శరీరానికి ఆక్సిజన్ పుష్కలంగా అందుతుందన్నారు.ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి శారీరక శ్రమ వ్యాయామం తప్పనిసరి అని సూచించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మోడెం సోమ నరసయ్య ప్రధాన కార్యదర్శి యాకయ్య,కోశాధికారి మహేష్,ఉపాధ్యక్షుడు రవీందర్,ప్రతినిధులు రాములు,రవి,చీకటి వెంకన్న,రాయిశెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

# అంతర్రాష్ట్ర దొంగలు అరెస్టు




అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 07 (ప్రభాతవార్త):

పలు చోట్ల దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగలను స్థానిక పోలీస్‌లు అరెస్టు చేశారు. ఈ మేరకు నిందితులను పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ మీడియా ముందు హాజరు పరిచారు. వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం స్థానిక జంగారెడ్డిగూడెం రోడ్‌లో వాహన తనిఖీలు చేస్తుండగా కృష్ణా జిల్లాకు చెందిన బచ్చు సతీష్, ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన ఎ ధర్మరాజు అనే ఇరువురు ఆంధ్రాలో పలుచోట్ల దొంగతనాలకు పాల్పడుతున్న క్రమంలో ఓ కేసులో అరెస్టు కాబడి జైలు శిక్ష అనుభవించి బయటకు వచ్చారు. అక్కడ నుండి ఆంధ్రా సరిహద్దు ప్రాంతమైన దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో పలు చోట్ల చోరీలకు పాల్పడ్డారు. సదరు వ్యక్తులు ఇరువురు చోరీకి పాల్పడినట్లు విచారణలో ఒప్పుకున్నారు. కాగా ఇరువురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద చోరీ సత్తును మరియు చోరీకి ఉపయోగించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ కరుణాకర్, ఎస్ఐలు యయాతి రాజు, కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 49వ శరన్నవరాత్రి ఉత్సవాలు

## శ్రీ బాల త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారు

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 7 (ప్రభాతవార్త):



స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవార్ల పంచాయతన క్షేత్రంలో 49వ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. కాగా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు భక్తులకు 5వ రోజైన సోమవారం శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ క్రమంలో అమ్మవారికి విశేష పూజలు, కుంకుమ పూజలు, అలంకరణలు, పారాయణాలు జరిపారు. సాయంత్రం చక్ర నవ అర్చన కార్యక్రమాన్ని వేదమంత్రోచ్ఛారణల మధ్య జరపగా పలువురు భక్తులు తిలకించారు. ఇదిలా ఉండగా మండల పరిధిలోని గుర్రాలచెరువు గ్రామ శివారులో స్వయంభూగా వెలసిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్స వాలలో భాగంగా అమ్మవారు మహాగౌరి దేవి అలంకరణలో భక్తులకు దర్శన మివ్వడం జరిగింది. వీటితో పాటు రామాలయం, జంగారెడ్డిగూడెం రోడ్‌లోని కనకదుర్గమ్మ ఆలయం, శిరిడిసాయి ఆలయం, వడ్డెరబజార్, తూర్పుబజార్‌లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద ప్రత్యేక పూజా క్రతువులను నిర్వహించారు. అనే మంది భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఇదిలా ఉండగా ఆయా మండపాల వద్ద సాయంత్రం మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలను తీసుకువచ్చి వాటి వద్ద తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఆట పాటలతో సందడి చేశారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

వర్ధింపాలెంపేట,అక్టోబర్ 7, (ప్రభాతవార్త

అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాబని తహశీల్దార్ నాగరాజు హెచ్చరించారు. సోమవారం మండలంలోని కౌసల్యదేవిపల్లి ఆకేరువాగులో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రీచ్‌ల్లో జేసిబి సహాయంతో ట్రెంచ్ కొట్టించి,ట్రెంచ్‌ను తొలగిస్తే కఠిన చర్యలతోపాటు వాహనంలపై కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

# శ్రీషిరిడి సాయిబాబా మందిరంలో చండీ హోమం

వైరా, అక్టోబర్07,(ప్రభాతవార్త): శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఐదో రోజున మందిరంలో వేంచేసి ఉన్న శ్రీమహాచండి దేవి అలంకారంలో సోమవారం భక్తులకు దర్శనం ఇచ్చారు. అవతారం రోజున నంబూరి రామారావు, శ్రీదేవి దంపతులు పీఠల మీద కూర్చొని పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు శ్రీషిరిడి సాయిబాబా మందిరంలో ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజున చండీహోమం నిర్వహించారు. బ్రహ్మశ్రీ రంగుబట్ల ప్రసాద్‌శర్మ, రంగుబట్ల రాజశేఖర్‌శర్మ, ఇంగువ రాజశేఖర్‌శర్మ, తేరాల శివశర్మ ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించారు. దేవతల కార్యసిద్ది దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం మహాలక్ష్మి మహాకాళి మహా సరస్వతి శక్తి స్వరూపిణిగా శ్రీమహాచండీ అమ్మవారు ఉద్భవించారని ఆమెలో అందరు దేవతలు కొలువై ఉన్నారని, అందుకే శ్రీ మహాచండి దేవుని ప్రార్థిసేనత సకల దేవతలను





ప్రార్థించినట్లేనని వివరించారు. 13 అధ్యాయాలతో రంగుబట్ల రాజశేఖర్‌శర్మ చండీహోమం విశిష్టతను తెలిపారు. శ్రీమహాచండీ అనుగ్రహం వలన విద్య కీర్తి సంపదలు లభిస్తాయని శత్రువులు మిత్రులుగా మారతారని ఏ కోరికలతో భక్తులు అమ్మవారిని ప్రార్థిస్తారో ఆ కోరికలను సిద్ధిస్తాయని భక్తులకు వివరించారు. చండీహోమంలో మిట్టపల్లి శ్రీమన్నారాయణ పద్మ రంగా సింహాద్రి ఝాన్సి రంగా సత్యనారాయణ, వాసవి మాదినేని దుర్గాప్రసాద్ దంపతులు 15 మంది జంటలు భక్తులు, మహిళలు హోమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. హోమం నిర్వహించిన రంగుబట్ల రాజశేఖర్‌శర్మను మందిర కమిటీ చైర్మన్ పొదపాటి నాగేశ్వరరావు, కోశాధికారి లగడపాటి బోస్, నల్లమోతు వెంకటేశ్వరరావు, తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి, మిద్దె చిన్న సుబ్బారావు, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, మాదినేని ప్రసాద్, చిట్యాల పుల్లయ్య తదితరులు ఘనంగా సన్మానించారు.

## చిన్నారిని ఆశీర్వదించిన వైరా ఏసిపి రెహమాన్

వైరా, అక్టోబర్07,(ప్రభాతవార్త): వైరా మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డుకు చెందిన మట్టం దినేష్‌కుమార్ సోదరుడు శేష్‌కుమార్, శారద దంపతుల కుమారుడు శివసాన్వత్ ఉపాస్ అన్నప్రసన్న వేడుక సోమవారం వైరా పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా పోలీస్ అడిషనల్ కమీషనర్ రెహమాన్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ



కార్యక్రమంలో నాయకులు పోటు మధు, మిట్టపల్లి నాగి, ఫనితి సైదులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రావణ వద ఏర్పాట్లు పరిశీలన

తొర్రూరు,అక్టోబర్ 07,(ప్రభాతవార్త): దసరా ఉత్సవాల్లో ఓట్స్ ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని యతి రాజారావు పార్కులో నిర్వహించే రవణ వద ఏర్పాట్లను సోమవారం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు దసరా పర్వదిన సందర్భంగా చెడుపై మంచి విజయం సాధించే సాంకేతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డిల సహకారంతో రావణ వద కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, జిల్లా కా ంగ్రెస్ నాయకులు మామిడాల తిరుపతిరెడ్డి, గంజి



విజయపాల్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ హనుమాండ్ల నరేందర్ రెడ్డి, కిషన్ యాదవ్, దొంగరి శంకర్, ధర్మారపు మహేందర్, కృపాకర్ రాజు, బచ్చలి లక్ష్మణ్, మహబూబ్ రెడ్డి, వెంకన్న యాదవ్, బిజ్జల అనిల్, సురేందర్, ముద్దసాని సురేష్, అరవింద్, ఎనగందుల శ్రీనివాస్, రామ్మూర్తి, నడిగడ్డ మధు పాల్గొన్నారు. నర్మాటి గజానంద్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు జలకం శ్రీనివాస్ గౌడ్, నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, తూనం శ్రవణ్ కుమార్,

## పశువైద్యాధికారి అందుబాటులో లేకపోవడంతో

దంతాలపల్లి,అక్టోబర్ 7, (ప్రభాతవార్త): మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామంలో గోలి నాగరాజుకు చెందిన కాడెద్దు అనారోగ్యంతో ఉండటంతో స్థానిక మండల కేంద్రంలో ఉన్న పశువైద్యాధికారి అందుబాటులో లేకపోవడంతో సోమవారం ప్రైవేట్ పశువైద్యాధికారిని పిలిచి వైద్యం చేసిన క్రమంలో పశువులకు సంబంధించిన ట్రావిస్‌స్టాండ్ ఉన్నా, నేల భాగంలో సమతుల్య నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రమాదవశాత్తు జారీ కాడెద్దు ట్రావిస్ ఇనుపకడ్డీకి బలంగా తాకడంతో ఎద్దు మృతి చెందినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు నాగరాజు మాట్లాడుతూ...పశువుల స్టాండ్‌కు పశువైద్యాధికారు సరైన రీతిలో నిర్మాణం చేపట్టకపోవడంతో సుమారు రూ.70వేల విలువైన కాడెద్దు మృతిచెందినట్లు తెలిపారు. ఇప్పటికైన పశువైద్యాధికారి స్పందించి సమంగా ట్రావిస్ నిర్మాణం చేపట్టాలన్నారు. తహశీల్దార్ రాజేశ్వర్‌రావుకు వినతిపత్రం అందచేయగా ఆర్ఐ నజిముద్దీన్ పంచనామ నిర్వహించారు.

## పేద పద్మశాలి విద్యార్థులకు పాపా బాసట

నర్సింహులపేట,అక్టోబర్ 7, (ప్రభాతవార్త): పేద పద్మశాలి విద్యార్థులకు పాపా బాసటగా నిలుస్తుందని జిల్లా అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అధ్యక్షులు బుధరపు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల పాపా అధ్యక్షులు కొండబత్తిని రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ....ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు పాపా బాసటగా నిలుస్తుందని, పద్మశాలి కులస్తుల్లో 10వ, ఇంటర్‌తోపాటు పలు వృత్తిపరమైన కోర్సుల్లో అడ్మిషన్ సాధించిన వారికి, ప్రతిభా వంతులైన పద్మశాల విద్యార్థులకు, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారికి, రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించిన వారికి పద్మశాలి ప్రతిభా పురస్కార్.. 2024 అవార్డులు, జిల్లా స్థాయిలో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు ఈ నెల 11న తొర్రూరులో వందేమాతరం ఫౌండేషన్ అవార్డులు అందచేయనున్నట్లు, వివరాల కోసం ఈ నెల 9వరకు 9441670180,9441055082లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు యాకన్న, నాగేశ్వరరావు, చందా రవీంద్రకుమార్, రవీందర్, విజయ్ ,సంజయ్ పాల్గొన్నారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏసీపీ తిరుపతిరెడ్డి

## ట్రాఫిక్ రద్దీ నివారించేందుకు 5పార్కింగ్ స్థలాలు





కారేపల్లి, అక్టోబర్ 7, (ప్రభాతవార్త): సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో గల కోట మైసమ్మ దేవస్థానం పర్యవేక్షణలో నిర్వహించనున్న దసరా జాతర ఉత్సవాల ఏర్పాట్లను ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి పరిశీలించారు. ఉసిరికాయలపల్లి గ్రామం నందు సోమవారం ఆలయ పరిసరాలు జాతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. గత సంవత్సరం జాతరకు భక్తులకు జరిగినటువంటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నూతనంగా ఆలయం ఆర్చిపక్కన ఆలియాతండా వద్ద పార్కింగ్ స్థలాలను 5ఏర్పాటున్న చేయాలని సూచించారు. అదే విధంగా పార్కింగ్ స్థలాల జాతరకు వచ్చి భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ ఆటోలు ఏర్పాటు చేయనున్నారు. అనంతరం దేవాలయంనకు విచ్చేసినటువంటి ఏసీపీ తిరుపతిరెడ్డినీ పర్స్ ట్రస్ట్ ఫౌండర్ దేవాలయ డా॥ పర్స పట్టాబీ వేణుగోపాలచార్యులు ఏసీపీ తిరుపతిరెడ్డికి శాలువాకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది పర్స లలితసాయి పగడాల మోహన్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ అలీ భౌతికకాయానికి కాంగ్రెస్ నాయకులు నివాళి



కారేపల్లి, అక్టోబర్ 7,, (ప్రభాతవార్త): కారేపల్లి నివాసి సుతారి మేస్త్రీ మహబూబ్ ఆలీ సోమవారం మృతి చెందగా ఆయన భౌతిక కాయానికి కాంగ్రెస్ మండల నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మేదరి ప్రతాప్‌లు నివాళులర్పించారు. మహబూబ్ ఆలీ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పిచి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కాగా మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి ప్రతాప్ మృతుని కుటుంబానికి కొంత ఆర్థిక సాయాన్ని అందజేశారు. నివాళులర్పించిన వారిలో మైనార్టీ అధ్యక్షులు తాజుద్దీన్, కో ఆప్షన్ నెంబర్ హనీఫ్, షాదిఖానా చైర్మన్ షఫీ, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మజీద్ పాషా, సయ్యద్, అజ్మత్, శ్రీను, రాములు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కామేపల్లి పీహెచ్‌సీలో బతుకమ్మ సంబురాలు

కామేపల్లి, అక్టోబర్ 7 (ప్రభాతవార్త): కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం బతుకమ్మ సంబురాలను నిర్వహిస్తున్నట్లు డాక్టర్ నెల్లూరి చందన సోమవారం తెలిపారు. వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మహిళా సిబ్బందిలో ఆనందాన్ని నింపేందుకు ఈ సంబురాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

# శ్రీ చండి దేవి అమ్మవారి అలంకరణలో అమ్మవారు

కల్లూరు, అక్టోబర్ 07, (ప్రభాతవార్త



మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామపంచాయితీ పరిధిలో శ్రీ కాశ్మీర మహాక్షేత్ర శివాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రులు బతుకమ్మ పండుగ వేడుకల సందర్భంగా సోమవారం శ్రీ చండిదేవి అమ్మవారి అలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిష్టంశెట్టి నరసింహారావు, సావిత్రి దంపతులు, కిష్టంశెట్టి ఏడుకొండలు, లక్ష్మి దంపతులు పీటల మీద కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో శివాలయ అర్చకులు సురేష్‌శర్మ, కమిటి సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణిలో ఘనంగా శరన్నవరాత్రుల ఉత్సవాలు



సత్తుపల్లి, అక్టోబర్ 08, (ప్రభాతవార్త:

దసరా ఉత్సవాల సందర్భంగా సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు ప్రాజెక్టులో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం ప్రాజెక్టు అధికారి ఎన్‌వికెఆర్ ప్రహల్లాద్, మేనేజర్ నర్సింహారావులు, ఐఎన్‌టియుసి నాయకులు,



బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ ఆ సంఘ నాయకులు చెన్నకేశ్వరరావు, నాగ ప్రకాశ్, కాసర్ల సమ్మయ్య తదితరులు మరియు ఏఐటియుసి నాయకులు , బ్రాంచ్ కార్యదర్శి ధార భీమయ్య, ఆ సంఘ నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఒక్కరు దసరా ఉత్సవాల సందర్భంగా 9 రోజులు అమ్మవారికి పూజలు చేసి సింగరేణి ఉద్యోగులు, కార్మికులపై ఆయా కుటుంబాలపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. ఈ స ందర్భంగా జేవీఆర్ ఓపెన్ కాస్టు దుర్గాదేవి సన్నిధిలో ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో పలువురు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జేవీఆర్ "(సిహెచ్‌పి ),కిష్టారం ఫిట్ సెక్రటరీలు నాగేశ్వరరావు, బాలాజీ, ఐఎన్‌టియుసి నాయకులు జేవీఆర్ మూర్తి, సురేష్, ఐవి రెడ్డి, కిరణ్, ఏవి రావ్, సుదర్శన్, దావూద్, గుమ్మడి, హరికుమార్, తిరుమలరావు, రమేష్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక తరలిస్తున్న టిప్పర్ లారీ పట్టివేత

ములకలపల్లి, అక్టోబర్ 07 (ప్రభాతవార్త:



అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకోవడం జరిగింది. ఎస్ఐ ఆధ్వర్యంలో సోమవారం వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో మండలంలోని వికెరామవరం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ లారీని ఎస్ఐ కిన్నెర రాజశేఖర్ దాడి చేసి పట్టుకున్నారు. లారీని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# అయ్యప్పస్వాముల పాదయాత్ర



కల్లూరు, అక్టోబర్ 07, (ప్రభాతవార్త

మండల పరిధిలోని పేరువంచ, కల్లూరు పట్టణానికి గ్రామానికి చెందిన 50 మంది అయ్యప్పస్వామి భక్తులు పాదయాత్రగా సోమవారం శబరిమలైకు బయలుదేరారు. పాదయాత్రను అఖిలభారత అయ్యప్పధర్మ ప్రచార సభ జిల్లా అధ్యక్షులు కాటేపల్లి రజనీకాంత్, కల్లూరు బ్రాంచ్ అధ్యక్షులు లంక అప్పల్నాయుడు, వేణుగోపాలరావు, పోట్రు కిరణ్‌కుమార్, జల్లా శ్రీను, మాధవరావు, నాళ్ల వెంకటేశ్వరరావు, కృష్ణ, రాంబాబు, కిషోర్ తదితరులు ప్రారంభించారు. ఆ అయ్యప్ప భగవంతుని దయతో, ఆశీర్వాదాలతో పాదయాత్ర సజావుగా సాగాలని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# శ్రీ మహాచండి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు



తల్లాడ, అక్టోబర్ 07, (ప్రభాతవార్త

తల్లాడలోని కోట మైసమ్మ తల్లి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఐదవ రోజు శ్రీమహాచండి దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. గత ఐదు రోజుల నుండి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులులగడపాటి నెహ్రూ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుమోలు సర్వేశ్వరరావు, పసుమర్తి కృష్ణారావు, నంబూరి కనకదుర్గా ప్రసాద్, నంబూరి నారాయణరావు పాల్గొన్నారు.

## దయానంద్‌చే తల్లాడలో బంక్ ప్రారంభం



తల్లాడ, అక్టోబర్ 07, (ప్రభాతవార్త

మండల కేంద్రమైన తల్లాడలో ఉన్న వెంకట రమణ ఏజెన్సీస్ పెట్రోల్ బంక్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మంగళవారం ప్రారంభించారు. తల్లాడ మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన వేమిరెడ్డి, దైతరామ్‌రెడ్డి ఆధ్వర్యంలో బంక్‌ను ఏర్పాటు చేసిన బంక్‌ను ఆయన ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్ అందించి వారి మన్ననలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము, కాపా సుధాకర్, దుండేటి వీరారెడ్డి, దగ్గుల రఘుపతిరెడ్డి, మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపిటిసి తాళం జోసెఫ్, నీలాద్రి ఆలయ డైరెక్టర్ బొడ్డు రామ్‌లక్ష్మణ్, దీవెల కృష్ణయ్య, కటికి కిరణ్‌కుమార్, లక్ష్మీపురం మాజీ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి, జిఆర్. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

# కాశీ అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం





కల్లూరు, అక్టోబర్ 07, (ప్రభాతవార్త

కల్లూరు మెయిన్ రోడ్‌లో ఆర్యవైశ్య పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం కాశీ అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి అన్నాభిషేకం, లింగాభిషేకం కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ కమిటీ అధ్యక్షులు చలవాది నగేష్ తెలిపారు. నిత్యం పూజా, ప్రసాద కార్యక్రమాలు, గోత్ర నామాలు, అర్చనలతో పాటు ప్రతి రోజు సాయంత్రం నిర్వహించి, రాత్రులు మహిళలు బతుకమ్మ పాటలతో, కోలాట నృత్యాలతో నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి రాత్రి విశేషమైన, అమ్మవారి అవతారాలతో, నిత్యం పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ గ్రామ కమిటీ గ్రామ పెద్దలు, మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు.

## వెంకట రమణ ఆటోమొబైల్స్ వారి దసరా ధమాకా



కల్లూరు, అక్టోబర్ 07, (ప్రభాతవార్త

కల్లూరులో వెంకట రమణ ఆటోమొబైల్స్ ట్రాక్టర్ షోరూం మహీంద్రా ఏరియా మేనేజర్ ఉదయ్, మహీంద్రా జీఎం హుస్సేన్ చౌదరి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో గల అన్ని బ్రాంచిలలో కలిపి దసరా సందర్భంగా 10 ట్రాక్టర్లను డెలివరీ ఇవ్వడం జరిగిందని సేల్స్ మేనేజర్ రంగారావు, కల్లూరు బ్రాంచి మేనేజర్ భుక్యా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లూరు మండల వ్యవసాయ రైతులు ఈ దసరా ధమాకాన్ని, లక్కీ డ్రా పద్ధతిని ఉపయోగించుకుని, ట్రాక్టర్‌ని సొంతం చేసుకోవాలని తెలిపారు.

## ఖాన్‌ఖాన్‌పేట దేవాలయంలో చోరీ



కల్లూరు, అక్టోబర్ 07, (ప్రభాతవార్త

కల్లూరు పట్టణ శివారు ఖాన్‌ఖాన్‌పేట గ్రామంలో గల శ్రీ సీతారామంజనేయస్వామి దేవాలయంలో గల పంచలోహ విగ్రహాలు, సీతా దేవి అమ్మవారి వెండి కండ్లు అపహరించినట్లు దేవాలయ కమిటి అధ్యక్ష కార్యదర్శులు దాసరి పెద్ద రాములు, జగ్గయ్యలు సోమవారం కల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# ధాన్యం కొనుగోళ్ళకు అధికార యంత్రాగం సమాయత్తం

-త్వరలోనే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు..
-మండలంలో 24 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
-అత్యధికంగా సన్న రకాలే సాగు
-రూ.500లు బోనస్ ప్రకటనతో మొగ్గుచూపిన రైతులు
-గిట్టుబాటు ధర లభిస్తుందని అన్నదాతల ఆశాభావం





-నేలకొండపల్లి మండల ఏవో దేశబోయిన అరుణకుమారి వెల్లడి

నేలకొండపల్లి, అక్టోబర్ 7 (ప్రభాతవార్త):

వానాకాలం సీజన్కు సంభంధించి వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లా సివిల్ సప్లయ్, వ్యవసాయశాఖ అధికార యంత్రాంగం సన్నద్ధమైంది. మరి కొన్ని రోజులలో వరి కోతలు ముమ్మరం కానుండటంతో కొనుగోళ్ళకు జిల్లా యంత్రాంగం ముందస్తుగా సమాయత్తమైంది. అయితే, ప్రస్తుత వానాకాలం నుంచే సన్నరకం వరి ధాన్యానికి రూ.500లు బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో సన్నాలు సాగు చేసిన రైతులకు మద్దతు ధర లభించనున్నది. సాగు ప్రారంభంలో సన్నాలకు బోనస్ ఇస్తామని ప్రభుత్వం చెప్పడంతో ఈ ఏడాది చాలా మంది రైతులు సన్నాల వైపు మొగ్గుచూపారు. నేలకొండపల్లి మండలంలో వానాకాలం సీజన్కు గాను మొత్తం 26,950 ఎకరాలలో రైతులు వరి సాగు చేస్తున్నారు. ఇందులో కేవలం 100 ఎకరాలలో మాత్రమే రైతులు దొడ్డు రకాలు సాగు చేస్తున్నారు. అంటే అధికభాగం మండలంలో రైతులు సన్న రకాల ధాన్యంను సాగు చేస్తున్నారు. గతంలో కంటే కొంత మేరకు ఎక్కువగా రైతులు సన్న రకాలను సాగు చేస్తుండటం గమనార్హం. వానాకాలం నుంచి ప్రభుత్వం సన్నాలకు రూ.500లు బోనస్ ఇవ్వనున్నట్లుప్రకటించిన నేపద్యంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు వ్యవసాయ అధికారులతో శిక్షణ ఇవ్వనున్నారు. వివిద రకాల సన్న ధాన్యాలను గుర్తించడం అంత సులువు కాదని చెబుతున్నారు. ఈ సారి సన్నాలకు రూ.500లు బోనస్ ఇస్తుండటంతో గిట్టుబాటు దక్కనుంది. ప్రస్తుతం ప్రభుత్వ మద్దతు ధర 'ఏ' రకానికి రూ.2,320లు, 'బి' రకానికి రూ.2,300లు ధర ఉంది. దీంతో పాటు రూ.500లు బోనస్ కలిపితే 'ఏ' రకానికి రూ.2,820, 'బి' రకానికి రూ.2,800లు దక్కనుంది. రైతులు పండించిన పంటకు మద్దతు అందించేందుకు ప్రభుత్వం వివిద ఏజెన్సీల ద్వారా గతంలో దొడ్డు రకం ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసింది. సన్నరకం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో వ్యాపారులకే ధాన్యాన్ని విక్రయించారు. ప్రభుత్వం బోనస్ ప్రకటించడంతో ఈ సారి సన్నాల సాగు పెరిగిందని చెప్పవచ్చు. ప్రస్తుతం ఉన్న తెల్లరేషన్ కార్డుదారులకు కొత్తగా వచ్చే రేషన్ కార్డుదారులకు వచ్చే ఏడాది జనవరి నుంచి సన్న బియ్యం ఇస్తామని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి ప్రకటించడంతో లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు దొడ్డ బియ్యం, అప్పుడప్పుడు సన్నబియ్యం వచ్చేవి. చాలా మంది తినకుండా ఆబియ్యంను అమ్ముకుంటున్న సంఘటనలు ఉన్నాయి. సన్నబియ్యంకు మార్కెట్లో ప్రస్తుతం కిలో రూ.60లు ధర పలుకుతుంది. ఇకపై పేద ప్రజలకు సన్నబియ్యం అందనున్నాయి.

-త్వరలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

మండలంలో ధాన్యం కొనుగోళ్ళు చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని, త్వరలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నారని నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి సోమవారం స్థానిక 'ప్రభాతవార్త'కు తెలిపారు. గతంలో మండలంలో 22 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా ప్రస్తుతం అదనంగా మరొక రెండు ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపినట్లు ఆమె చెప్పారు. అంటే, మండలంలో మొత్తం 24 ధాన్యం కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఇందులో డిఆర్డివో ద్వారా 1 కొనుగోలు కేంద్రం, డిసిఎంఎస్ ద్వారా 7 కొనుగోలు కేంద్రాలు, సొసై టీల ద్వారా 14 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుండగా అదనంగా దొడ్డ రకాల కొనుగోలుకు ఒకటి, సన్నరకాలకు మరొకటి కొనుగోలు కే ంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆమె చెప్పారు. వచ్చే నవంబర్ ఒకటివ తేదీ నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని ఆమె తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు

గార్ల, అక్టోబర్7 (ప్రభాతవార్త):

దేవి అమ్మవారి శరన్నవ రాత్రులను పురస్కరించు కొని మండల కేంద్రంలోని వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతుల స్వగృహంలో మహిళలతో కలిసి దేవి అమ్మవారికి భక్తిశ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవినవరాత్రులలో భాగంగా 5వరోజు సోమవారం దేవిఅమ్మవారిని పూలమాలలతో ప్రత్యేక అలంకరించి మహచండి దేవిగా అమ్మవారికి పసుపు కుంకుమలు, పూలు, పండ్లు, సమర్పించి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారి ప్రత్యేక పూజలు అనంతరం మహిళలకు పసుపు, కుంకుమలు వాయినాలు అందించారు. కుటుంబసభ్యులు వేమిశెట్టి కవిత, అనుప్రియ, శ్రావణి, మహిళలు సీతామహలక్ష్మి, పి.కవిత, రమాదేవి, ఉమా, పార్వతి, కళావతి, ప్రవీణ, తదితరులున్నారు.



# రేవంత్ సర్కార్లో కబ్జాలకు చోటులేదు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

డైనమిక్ లీడర్ సీఎం రేవంత్రెడ్డి సర్కార్లో కబ్జాలకు చోటులేదని డీసీసీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ హైడ్రాను తీసుకవచ్చి హైదరాబాద్లోని అక్రమార్కుల గుండెల్లో రైళ్లపరుగెత్తేలా చేస్తున్న దమ్మున్న లీడర్ సీఎం రేవంత్రెడ్డి అని, ప్రజలకు సుస్థిరమైన సుపరిపాలన అందించాలంటే కొన్ని సాహసోపేతమైన నిర్ణయాలను తీసుకోక తప్పదని, అలాంటి నిర్ణయమే హైడ్రా అని కొమ్మూరి ప్రతాప్రెడ్డి అన్నారు. హైదరాబాద్ మహానగరంలో చినుకుపడితే వరద రోడ్లపైకి రావడంతో ప్రజలు అనేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్లో పరిస్థితి వర్షాకాలంలో వరదల సమస్య వేసవికాలం తాగునీటి సమస్యలు రోజురోజుకు అధికం కావడానికి ప్రధాన కారణం హైదరాబాద్ చుట్టూ ఉన్న చెరువులు, వాటి అనుసంధానంగా ఉన్న నాళాలను పూర్తిగా కబ్జాచేసి నీరుపోకుండా చేయడంతో వరదలు వచ్చినప్పుడు నీరు ఎటుపోవాలో తెలియక రోడ్లపైకి చేరడంతో ప్రజలు కష్టాలతోపాటు ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాంటి సమయంలోనే సీఎం రేవంత్రెడ్డి హైడ్రాను తీసుకవచ్చి నాళాలపై చెరువులలో అక్రమ కట్టడాలను పూర్తిస్థాయిలో తొలగిస్తూ ఉండటం హర్షించదగిన విషయమన్నారు. హైడ్రా హైదరాబాద్లోనే కాకుండా జిల్లాలను, మండలాలకు, గ్రామాలకు తీసుకవచ్చి అక్రమ నిర్మాణాలను తొలగించి చెరువులను, నాళాలను కబ్జాకోరుల నుంచి విముక్తి చేయాలని, చెరువులను, నాళాలను కబ్జాలుచేసి ప్లాట్లుగా విడదీసి భూ బకాసురులు కొంతమంది పేదలకు అంటగట్టి సొమ్ము చేసుకున్నారన్నారు. దీనివలన కొంతమంది పేదలకు ఇబ్బందులు గురవుతున్న మాట వాస్తవమైనప్పటికీ కొన్ని మంచి పనులు జరగాలంటే కొన్ని ఇబ్బందులు ఎదురవ్వడం సహజమేనన్నారు. ఈవిషయమై సీఎం రేవంత్రెడ్డి గుర్తించి వారికి డబుల్బెడ్రూం ఇండ్లు మంజూరు చేస్తానని మాట ఇవ్వడం అంటే పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అన్యాయం చేయదని, ప్రతీ మూసీ నాళాల నిర్వాసితులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ ప్రభుత్వం ప్రజాప్రభుత్వం, ప్రజలకు సేవ చేయడానికి, మంచి జీవనం అందించడానికి కట్టుబడి ఉంటుందన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## తాగునీటి కోసం గ్రామస్తుల రాస్తారోకో, ధర్నా



నేలకొండపల్లి, అక్టోబర్ 7 (ప్రభాతవార్త):

పైనంపల్లి గ్రామం లోని ఎస్సీకాలనీ నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆకాలనీకి చెందిన పురుషులు, మహిళలు బిందెలు చేతపట్టుకుని సోమవారం కోదాడ-ఖమ్మం జాతీయ రహదారి పై బైటాయించి రాస్తారోకో, ధర్నా ఆందోళన చేసారు. తమ కాలనీలో తాగునీరు సరఫరా చేయాలని ఎన్నో పర్యాయాలు మండల అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేసారు. ఇప్పటికైనామండల అధికారులు స్పదించి తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు.

## కెప్టెన్ బంజరలో కుంకుమ పూజ



కామేపల్లి, అక్టోబర్ 7 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామంలో కుంకుమ పూజను దేవినవరాత్రుల ఉత్సవం సందర్భంగా సోమవారం సాంప్రదాయ బద్దంగాభక్తి శ్రద్దలతో నిర్వహించారు.మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో కుంకుమ పూజలో పాల్గొన్నారు.5వ,రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి రూపంలో దర్శనమిచ్చారు.కుంకుమపూజను గ్రామస్తులు శ్రీనివాసశర్మ,బత్యజా శర్మల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుంపెనపల్లి అనంతరాములు దంపతులు, గ్రామ పెద్దలు దంపతుల వారీగా,దీక్షా స్వాములు ఈసం రంగారావు, చింత రామనర్సయ్య, లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.దీంతో గ్రామంలో పండుగ వాతావరణంతోపాటు ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.

## కామేపల్లిలో ఉరుములు మెరుపులతో వర్షం

కామేపల్లి, అక్టోబర్ 7 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలంలో సోమవారం రాత్రి ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది.ఆకాశం ఒక్కసారిగా మేఘావృతమై ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది.గత కొన్ని రోజులుగా వేసవిని మైమరిపించే రీతిలో ఎండలు కాస్తుండడంతో ప్రజలు ఎండ వేడిమి, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వాతావరణం చల్లబడి వర్షం కురియడంతో ప్రజలు ముఖ్యంగా వృద్దులు, పిల్లలు, గర్భిణీలు ఊరట చెందారు.ఈ వర్షం రైతులు ఖరీఫ్లో సాగుచేసిన వరి, పత్తి, మిర్చి పంటలకు ఎంతగానో ప్రయోజనకరంగా ఉంటుందని రైతులు పేర్కొన్నారు.



# ఖమ్మంలో నేడు డిప్యూటీ సీఎం పర్యటన

**సోషల్ వెల్ఫేర్ ఎన్‌పిడిసిఎల్ వరదల నష్టంపై సమీక్ష**

**ఇంకా సహాయం అందని బాధితులకు అందించాలని వినతి**

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ ఆర్థిక ఇందన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేడు ఖమ్మంలో వివిధ శాఖలపై సమీక్షలు నిర్వహించనున్నారు. ఆయన సోమవారం రాత్రి 7గంటలకు హైదరాబాదు నుండి బయలుదేరి 10.30గంటలకు ఖమ్మం చేరుకుంటారు. ఖమ్మంలో రాత్రికి బసచేసి తెల్లవారు మంగళవారం ఆయన ఖమ్మంలో ఉదయం 8.30 నుంచి 10గంటల వరకు అధికారులు, అనధికారులతో మాట్లాడతారు. ఆ తర్వాత పది ముప్పైగంటలకు ఉదయం ఖమ్మంలోని ఐడిఓసిలో జరిగే సమీక్ష కార్యక్రమానికి హాజరవుతారు. ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాలకు సంబంధించి సోషల్ వెల్ఫేర్ శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహిస్తారు. అదే విధంగా ఇటీవల సంభవించిన వరదల వల్ల



దెబ్బతిన్న రోడ్లతో సహా అనేక వ్యవస్థలు సంబంధించి పనుల పురోగతిపై ఆయన సమీక్ష నిర్వహిస్తారు. ఆ తర్వాత ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాలకు సంబంధించి ఎన్‌పిడిసిఎల్ శాఖ అధికారులతో ఆయన మాట్లాడతారు. ఆశాఖ పరధిలో జరుగుతున్న అభివృద్ధి లోపాలు తదితర అంశాలపై ఆయన చర్చిస్తారు.

**- గ్రీన్ పవర్ విస్తరణకు భట్టి ప్రయత్నాలు -**

దేశంలో గ్రీన్ పవర్ డెవలప్‌మెంట్ ఏ విధంగా చేయాలనే అంశాలపై ఇటీవలే విదేశి పర్యటనకు వెళ్లిన, భట్టి విక్రమార్క జపాన్ దేశంలోని ఆ అంశానికి సంబంధించి అవగాహన కోసం అక్కడ గ్రీన్ పవర్ ప్లాంట్స్ పరిశీలన చేసి మన రాష్ట్రంలో గ్రీన్ పవర్ డెవలప్‌మెంట్‌ను ఎలా చేయాలి....? అంశంపై అధ్యాయనం చేశారు. దాన్ని డెవలప్ చేసే అంశంపై విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడనున్నారు.

**- మున్నేరు వరద బాధితులు కొందరికి ఇంకా సహాయం అందలేదు -**

ఇదిలా ఉంటే మున్నేరు వరద బాధితుల్లో 9000 మందికి పైగా ప్రభుత్వం నుంచి తక్షణ సహాయం కింద అందించే 6500పొందినప్పటికీ వివిధ కారణాల వల్ల పొరపాట్లు జరిగి నమోదు చేయించుకోలేని కొంతమందితో కలిపి మొత్తం ఇంకా మూడు వేల మంది ప్రభుత్వం సహాయం కోసం ఎదురుచూస్తున్నారు.

మళ్లీ వారి పేర్లు నమోదు చేయించుకోవడంతో పాటు కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారుల రీ సర్వే కూడా నిర్వహించారు. అయితే ఆర్థికశాఖ మంత్రి డిప్యూటీ సీఎం తమ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుకుంటున్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**ఖమ్మం, అక్టోబర్ 7, ప్రభాతవార్త:**



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు ప్రాధా న్యత ఇచ్చి త్వరితగతిన పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అధికారులను ఆద ేశించారు. సోమ వారం ప్రజావాణి సం దర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠలతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీల్లో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లు తమకు 5 నెలలుగా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రస్తుతం కొన్ని పంచాయతీలలో రెండు, మరికొన్నింటిలో ఒక నెల జీతం చెల్లిస్తామని చెప్పారని, మా యందు దయ తలచి దసరాలోగా అన్ని నెలల జీతాలు చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారిక రాస్తూ గ్రామంలోని జనరల్ ఫండ్ వివరాలు పరిశీలించి మల్టీ పర్పస్ వర్కర్ల జీతాలు పూర్తి స్థాయిలో చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వైరా పట్టణం 10వ వార్డు గండగలపాడుకు చెందిన ఎం.సైదులు తన భార్యరాజ్యలక్ష్మి పుట్టుకతో దివ్యాంగురాలని, గత 13ఏండ్లుగా నడుం పడిపోయి మంచంలో ఉంటుందని, తన భార్యకు సదరం సర్టిఫికెట్ అందించాలని దరఖాస్తు చేసుకోగా, డిపిఎంకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కోశాధికారిగా జిల్లాలో సేవలు అందించిన వి.సత్యనారాయణ, మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పి సిఈఓ దీక్షరైనా, డిఆర్‌డిఏ సన్యాసయ్య, కలెక్టరేట్ ఏఓ అరుణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

**కొత్తగూడెం, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతీ ధరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల అదికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను పరిష్కారానికి సంబంధిత అదికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్బంగా ధరఖాస్తు వివరాలను అడిగి తెలుసుకొని పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ ఆదీనంలో నడిచే మూకమామిడి ఫామ్ ఆయిల్సీడ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సంస్త వారు తమ సంస్థలో 612 మంది రైతులు సభ్యులుగా ఉన్నారని, గత మూడు



సంవత్సరాలుగా రైతులకు కావాల్సిన ఎరువులు, పురుగు మందులు , విత్తనాలు తక్కువ దరలకు అందిస్తున్నామని, తమ సంస్థకు వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను మంజూరు చేయాలని కోరారు.

ఆళ్లపల్లి మండలం అనంతోగు గ్రామంలోని వాగబోయిన బాలయ్య అనే రైతు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వచ్చిన వరదల కారణంగా భూమిలో ఇసుకు మేటలు వేసిందని, వాటిని తొలగించాలని కోరారు. చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీకి చెందిన రిటైర్డ్ ఉద్యోగి తిరుపతి మణుగూరు మండలం సమితి సింగారంలో ఇల్లు 2002లో కొనుగోలు చేశానని, కానీ మర్రి ప్రవీణ్ కుమార్ ఆ ఇంటిని ఆక్రమించుకొని తనకు అన్యాయం చేశారని, తనకు న్యాయం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అదికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ శాఖల వసతి గృహాలకు సంబంధించి నివేదికలు సమర్పించాలి

**సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ శంఖుస్థాపను ఏర్పాట్లు చేయాలి**

**ఉప ముఖ్యమంత్రి సమీక్ష, సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల శంఖుస్థాపనలపై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**ఖమ్మం, అక్టోబర్ 7, ప్రభాతవార్త:**

ఉప ముఖ్యమంత్రి సమీక్షకు ఈనెల 11న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయల శంఖుస్థాపన కార్యక్రమాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సంబందిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని



కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి ఎస్సి,ఎస్టీ,బిసి, మైనారిటీ సంక్షేమ అధికారులతో ఉప ముఖ్యమంత్రి సమీక్షపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంగళవారం ఉప ముఖ్యమంత్రి సంక్షేమ వసతి గృహాలపై నిర్వహణపై సమీక్ష నిర్వహించనున్నారని నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని అన్నారు. అన్ని సంక్షేమ శాఖలకు సంబంధించి ఒకే ఫార్మాట్‌లో నివేదిక ఉండాలని ఆయన తెలిపారు. జిల్లాలో ఎన్ని వసతి గృహాలు ఉన్నవి, ఏఏ ప్రదేశాల్లో ఉన్నవి, స్వంత భవనమా, అద్దె భవనమా, సమస్యలు సంగ్రహంగా పొందుపర్చుతూ నివేదికలు సిద్ధం చేయాలన్నారు. ఈ నెల 9న డిఎస్సి ఉద్యోగ నియామక పత్రాలను హైదరాబాద్‌లో సీఎం చేతుల మీదుగా అందుకోవడానికి జిల్లా నుండ ఎంపికైన వారిని హైద్రాబాద్ తీసుకుని వెళ్లుటకు బస్సుల ఏర్పాటుకు కార్యచరణ చేయాలన్నారు. 500 మందికి పైగా ఎంపికయిన వారు జిల్లా నుండి ఉన్నందున తదనుగుణంగా బస్సుల ఏర్పాటు ఉండాలన్నారు. ఈ నెల 11న జిల్లాలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ శంఖుస్థాపనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. పాఠశాల చుట్టు ప్రక్కల గ్రామాల నుండి విద్యార్థుల సమీకరణ చేయాలని, విద్యార్థులు యూనిఫామ్‌లో హాజరయ్యేలా చూడాలన్నారు. పాఠశాల చుట్టు ప్రక్కల గ్రామాల్లో పాఠశాలకు సంబంధించి వివరాలతో చక్కటి ఫ్లెక్సీ తయారు చేసి ప్రదర్శించాలన్నారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలకు సంబంధించి సదుపాయాలు, ఉపాధ్యాయులు, మెరుగైన విద్య, సౌకర్యాల గురించి విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి, చర్చ జరగాలన్నారు. దళిత బందు గ్రౌండింగ్ యూనిట్లలో దారి మళ్లిన యూనిట్ల విషయమై తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలన్నారు. దారి మళ్లిన యూనిట్ వివరాలు,లబ్దిదారుడు, యూనిట్ ఇప్పుడున్న వారి వివరాలు, తీసుకున్న చర్యలపై నివేదిక సిద్ధం చేయాలన్నారు.

ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ శ్రేష్ట, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి/ ఇంచార్జ్ మైనారిటీ సంక్షేమ అధికారి సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా విద్యాధికారి సోమశేఖర శర్మ, ముఖ్య ప్రణాళిక అధికారి ఏ.శ్రీనివాస్, ఇంచార్జ్ ఎస్సి కార్పొరేషన్, ఇడి నవీన్‌బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.